విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Telangana | సంపుటి: 1, సంచిక: 93 | volume: 1, Issue:93 | శనివారం 01 నవంబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00

## భారత్ అమెరికా రక్షణ సహకారంలో కొత్త దశ

**– 10 ఏళ్ల డిఫెన్స్ ఫ్రేమ్‌వర్క్‌పై ఒప్పందం...**

**న్యూఢిల్లీ :** భారత్ అమెరికా రక్షణ సంబంధాలు మరింత బలపడుతున్నాయి. అమెరికా ప్రతినిధి బృందం, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కలిసి రెండు దేశాల మధ్య 10 సంవత్సరాల కొత్త రక్షణ ఫ్రేమ్‌వర్క్ ఒప్పందంపై సంతకాలు చేసింది. ఈ ఒప్పందం ద్వారా ఇండో యూఎస్ రక్షణ భాగస్వామ్యం కొత్త దశలోకి అడుగుపెట్టినట్టయింది. ఈ సందర్భంగా అమెరికా ప్రతినిధి మాట్లాడుతూ "ఈ ఒప్పందం రెండు దేశాల మధ్య ఉన్న రక్షణ సహకారానికి పునాది వేస్తుంది.



ఇది కేవలం సైనిక సంబంధాలకే కాదు, ప్రాంతీయ స్థిరత్వానికి, శాంతికి, భద్రతకు మూలస్తంభం అవుతుంది" అని పేర్కొన్నారు. భారత్ అమెరికా మధ్య ఉన్న వ్యూహాత్మక సంబంధాలు గత కొన్నేళ్లుగా గణనీయంగా అభివృద్ధి చెందుతున్నాయని ఆయన గుర్తుచేశారు. కొత్త ఫ్రేమ్‌వర్క్ ద్వారా సమాచార పంచకం, సాంకేతిక సహకారం, సంయుక్త వ్యాయామాలు వంటి అంశాల్లో ఇరుదేశాలు మరింత సమన్వయంతో ముందుకు సాగనున్నాయి. రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ "ఈ ఒప్పందం భారత రక్షణ సామర్థ్యాన్ని పెంచడమే కాకుండా, ఇండో పసిఫిక్ ప్రాంతంలో స్థిరత్వం నెలకొల్పడానికి తోడ్పడుతుంది. రెండు దేశాల సైన్యాలు మరింత సమీపంగా పనిచేసే అవకాశం లభిస్తోంది" అని అన్నారు. ప్రపంచ భద్రతా వ్యవస్థలో భారత్, అమెరికా కీలక పాత్ర పోషిస్తున్నాయని ఇరుదేశాల నాయకులు అభిప్రాయపడ్డారు. సాంకేతిక మార్పిడి, పరిశోధన, అభివృద్ధి, రక్షణ ఉత్పత్తి రంగాల్లో సహకారం మరింత బలోపేతం అవుతుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ ఒప్పందంతో భారత్ అమెరికా రక్షణ బంధం ఇప్పటివరకు ఉన్న దానికంటే ఎప్పుడూ లేనంత బలంగా మారిందని రెండు దేశాలు ప్రకటించాయి.


## వరద ప్రభావిత ప్రాంతాలపై
# సీఎం రేవంత్‌రెడ్డి ఏరియల్ సర్వే



**–పంట నష్టంపై సమీక్షా సమావేశం నిర్వహణ...**

**హనుమకొండ, అక్టోబర్ 31:** ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో కురిసిన భారీ వర్షాల ప్రభావంతో పలు ప్రాంతాలు వరద ముంపుకు గురైన నేపథ్యంలో, రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి శుక్రవారం ఏరియల్ సర్వే నిర్వహించారు. వరదలతో తీవ్రంగా దెబ్బతిన్న పంటలను, నీటిలో మునిగిపోయిన గ్రామాలను గగనతల మార్గంలో స్వయంగా పరిశీలించారు. ఈ పరిశీలనలో ఆయనతో పాటు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు వేమ్ నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు. హెలికాప్టర్‌లో వరద ముంపు ప్రాంతాలైన మూలుగూ, మహబూబాబాద్, భూపాలపల్లి, నల్లగొండ, సూర్యాపేట, ఖమ్మం పరిసరాలను పరిశీలించి పంటలకు జరిగిన నష్టంపై సమగ్ర సమాచారం సేకరించారు. తదనంతరం సీఎం రేవంత్‌రెడ్డి హనుమకొండలోని కలెక్టర్ కార్యాలయం (IDOC)లో అధికారులతో వరద నష్టాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. రైతుల పంట నష్టాల అంచనాలు, రహదారులు, చెరువులు, విద్యుత్ సరఫరా దెబ్బతిన్న పరిస్థితులపై వివరాలు తెలుసుకున్నారు. అధికారులు తక్షణ పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.."రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం సీరియస్‌గా పరిగణిస్తుంది. వరదల వల్ల జరిగిన పంట నష్టాలకు న్యాయమైన పరిహారం అందేలా చర్యలు తీసుకుంటాం. అధికారులు గ్రామాల వారీగా అంచనాలు పూర్తి చేసి, తక్షణ సహాయం అందించాలి" అని తెలిపారు. అలాగే వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్లు, పంట పొలాలు, చెరువుల పరిస్థితి పునరుద్ధరణకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. ఈ ఏరియల్ సర్వేలో పాల్గొన్న మంత్రులు మాట్లాడుతూ, ప్రభుత్వం రైతుల వెన్నంటే ఉంటుందని హామీ ఇచ్చారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు వేగవంతం చేయాలని అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో పలు ప్రాంతాలు ఇంకా తడిసిపోయిన వాతావరణంలో ఉన్నాయని, పంటలు భారీగా దెబ్బతిన్నాయని అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు.

## చాక్లెట్ ఆశ చూపి చిన్నారిపై దారుణ యత్నం



**–ఇద్దరు కార్మికులు అరెస్టు...**

**చౌటుప్పల్, అక్టోబర్ 31:** యాదాద్రి–భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని లింగోజిగూడెం గ్రామంలో శుక్రవారం దారుణ ఘటన చోటుచేసుకుంది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఓ కుటుంబం స్థానిక రసాయన పరిశ్రమలో ఉద్యోగం చేస్తూ గ్రామంలోనే నివాసముంటోంది. శుక్రవారం ఉదయం తండ్రి పనికి వెళ్లగా, తల్లి ఇంటి బయట దుస్తులు శుభ్రం చేస్తుండగా, మధ్యప్రదేశ్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు ఆ కుటుంబంలోని నాలుగేళ్ల చిన్నారికి చాక్లెట్ ఆశ చూపి లైంగికదాడి యత్నం చేసినట్లు సమాచారం. వారు కూడా అదే పరిశ్రమలో రోజువారీ కూలీలుగా పనిచేస్తున్నారని పోలీసులు తెలిపారు. సంఘటన గమనించిన తల్లి, సమీపంలోని స్థానికులతో కలిసి వెంటనే ఆ ఇద్దరినీ అడ్డుకుని పోలీసులకు సమాచారమిచ్చింది. స్పందించిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని విచారణ ప్రారంభించారు. ఈ ఘటనతో గ్రామంలో ఆందోళన వ్యాప్తించింది. చిన్నారి సురక్షితంగా ఉందని పోలీసులు తెలిపారు. పూర్తి వివరాలు ఇంకా వెల్లడిహోకావాల్సి ఉంది.

## అజారుద్దీన్ ప్రమాణ స్వీకారాన్ని అడ్డుకోవడం
# బీజేపీ ద్వంద్వ వైఖరికి నిదర్శనం



**– మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి...**

**హైదరాబాద్, అక్టోబర్ 31:** బీజేపీ ప్రవర్తన పూర్తిగా ద్వంద్వ వైఖరికి నిదర్శనమని రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. మాజీ క్రికెటర్, కాంగ్రెస్ ఎమ్మెల్యే అజారుద్దీన్‌కు మంత్రి పదవిపై అభ్యంతరం వ్యక్తం చేయడం ద్వారా బీజేపీ తన స్వార్థ రాజకీయాలను మరోసారి బయటపెట్టిందని ఆయన అన్నారు. రాజస్థాన్‌లోని గంగాపూర్ జిల్లా కరణ్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే గుర్మీత్ సింగ్ కూనర్ ఆకస్మిక మరణంతో 2024 జనవరి 5న ఉపఎన్నిక జరిగిందని, ఆ ఎన్నికలో బీజేపీ అభ్యర్థి సురేంద్రపాల్ సింగ్ 2023 డిసెంబర్ 30న అంటే ఎన్నికకు కేవలం ఆరు రోజుల ముందే బీజేపీ ప్రభుత్వంలో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గుర్తు చేశారు. "అయితే ఇంత ముఖ్యమైన విషయాన్ని బీజేపీ తెలంగాణ నాయకులు తెలియకపోవచ్చా? తెలిసీ అజారుద్దీన్ ప్రమాణ స్వీకారాన్ని అడ్డుకోవడం, ఇది బీజేపీ ద్వంద్వ వైఖరికి స్పష్టమైన ఉదాహరణ కాదా?" అని ఆయన ప్రశ్నించారు. మాజీ క్రీడాకారుడు, అంతర్జాతీయ స్థాయిలో దేశానికి గౌరవం తెచ్చిన అజారుద్దీన్‌పై బీజేపీ చూపిస్తున్న అసహనం, రాజకీయ ద్వేషం దురదృష్టకరమని మంత్రి వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ప్రజాప్రతినిధికి సమాన హక్కులు ఉన్నాయనీ, రాజకీయ ప్రయోజనాల కోసం బీజేపీ ఇలాంటి అడ్డంకులు సృష్టించడం న్యాయసమ్మతం కాదని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రజలు ఈ ద్వంద్వ వైఖరిని గుర్తించి బీజేపీ నిజ స్వరూపాన్ని అర్థం చేసుకుంటారని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

## ఆలోచనల మార్పు దిశగా "మైండ్‌సెట్ షిఫ్ట్"

**–పుస్తక రచయిత శరాణి పొంగూరును అభినందించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్...**

**హైదరాబాద్, అక్టోబర్ 31:** జీవితాన్ని సానుకూల దిశగా మలిచే ఆలోచనలను ప్రేరేపించే "మైండ్‌సెట్ షిఫ్ట్" (Mindset Shift) పుస్తకాన్ని రచించిన శరాణి పొంగూరును ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభినందించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో రచయిత శరాణి పొంగూరు పవన్ కళ్యాణ్‌ను కలిసి పుస్తక ప్రతిని అందజేశారు. "మైండ్‌సెట్ షిఫ్ట్" పుస్తకం ద్వారా రచయిత కృతజ్ఞత, స్వీయ అవగాహన, సానుకూల అలవాట్లు, ఆత్మవిశ్వాసం వంటి అంశాలను పాఠకుల్లో నాటడం లక్ష్యంగా పెట్టుకున్నారని తెలిపారు. ఈ పుస్తకం ముఖ్యంగా యువతలో ఆలోచనల్లో స్పష్టత, జీవితంలో సమతుల్యత, సానుకూల దృక్పథం పెంపొందించేందుకు దోహదం చేస్తుందని పవన్ కళ్యాణ్ అన్నారు. అలాగే, రచయిత రూపొందించిన "మైండ్‌సెట్ షిఫ్ట్ వర్క్‌బుక్" ద్వారా పాఠకులు తమ ఆలోచనలను



ఆచరణలోకి తేవడానికి ఉపయోగపడే మార్గదర్శనం అందిందని పేర్కొన్నారు. ఈ తరహా రచనలు నేటి వేగవంతమైన ప్రపంచంలో యువతకు మానసిక బలం, ధైర్యం, దిశానిర్దేశం కలిగించగలవని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా రచయిత శరాణి పొంగూరు మాట్లాడుతూ.. "నా పుస్తకం ద్వారా పాఠకులు తమలోని ఆలోచనా మార్పును గుర్తించాలి, చిన్న అలవాట్లతో పెద్ద మార్పులు సాధ్యమవుతాయి అనే నమ్మకం నాలో ఉంది" అని తెలిపారు. కార్యక్రమం అనంతరం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శరాణి పొంగూరును అభినందిస్తూ, "యువతలో చైతన్యపూర్వక జీవన విధానాన్ని ప్రేరేపించే ఈ ప్రయత్నం అభినందనీయం" అన్నారు.

## జూబ్లీహిల్స్‌లో నిరుద్యోగుల దుమారం



**–కాంగ్రెస్‌పై మండిపడుతున్న అభ్యర్థులు...**

**హైదరాబాద్, అక్టోబర్ 31:** రాష్ట్రంలో ఉద్యోగాల కోసం ఆరాటపడుతున్న నిరుద్యోగులు ఇప్పుడు రాజకీయ పోరాటానికి దిగారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్న ఆగ్రహంతో జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో నిరుద్యోగులు బరిలోకి దిగారు. ఈ నియోజకవర్గంలో మొత్తం 13 మంది నిరుద్యోగ అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. వీరంతా తమ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. "నిరుద్యోగులకు ఆశలు చూపి నిలువునా మోసం చేశారు," అని చెబుతూ, ప్రజలు ఈసారి కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేస్తున్నారు. నిరుద్యోగుల న్యాయం కోసం ఈ ఎన్నికను ఒక ఉద్యమంగా మలుస్తామన్న ఉద్దేశంతో వారు రంగంలోకి దిగారు. ఇక స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న యువతి ఆస్మా తన ప్రచారంలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ప్రజా మద్దతుతో ఆమె జూబ్లీహిల్స్‌లో దూకుడు పెంచి విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "గంగిరెద్దుకైనా ఓటు వేయండి కానీ కాంగ్రెస్ పార్టీకి మాత్రం ఓటు వేయొద్దు. హస్తం గుర్తుకు ఓటేస్తే, మళ్లీ మీ చేతుల్లోనే 'హ్యాండ్' ఇవ్వడం ఖాయం. ఈసారి మాకు అవకాశం ఇవ్వండి, టార్చ్ లైట్‌కు ఓటేస్తే మీ జీవితాల్లో వెలుగు వస్తుంది," అని ఆస్మా పిలుపునిచ్చింది. ప్రజలలో నిరుద్యోగ సమస్యపై పెరుగుతున్న అసహనం, ఎన్నికల వాతావరణాన్ని వేడెక్కిస్తోంది. ఉపఎన్నికల్లో ఈ యువ అభ్యర్థుల ప్రభావం ఏ మేరకుహౌఉంటుందో చూడాలి.

## భగవద్గీత అవమానంపై రాజాసింగ్ ఆగ్రహం



**హైదరాబాద్, అక్టోబర్ 31** తెలుగుదేశం పార్టీకి చెందిన మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు చేసిన భగవద్గీత వ్యాఖ్యలపై తెలంగాణ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భగవద్గీత, హిందూ ధర్మాన్ని అవమానించేలా వ్యాఖ్యానించడం అసహ్యాకరమని ఆయన ఖండించారు. శుక్రవారం విడుదల చేసిన వీడియోలో రాజాసింగ్ మాట్లాడుతూ, "ఎంఎస్ రాజు బుద్ధిలేని వ్యక్తి. హిందూ ధర్మంపై ఇలాంటి మాటలు మాట్లాడే హక్కు ఎవరికీ లేదు. అలాంటి వ్యక్తిని తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యుడిగా నియమించడం హిందువుల మనోభావాలను దెబ్బతీసే చర్య" అని మండిపడ్డారు. రాజాసింగ్ మాట్లాడుతూ, "చంద్రబాబు నిజంగా హిందూ ధర్మాన్ని గౌరవిస్తే వెంటనే ఎంఎస్ రాజును పార్టీ నుంచి సస్పెండ్ చేయాలి. అలా చేస్తే భవిష్యత్తులో మరెవరూ ధర్మ గ్రంథాలపై నోరు విప్పే పరిస్థితి ఉండదు" అని అన్నారు. తెలుగుదేశం పార్టీలో ఇలాంటి వ్యక్తులు మరెంతమంది ఉన్నారో తెలుసుకోవడానికి సర్వే చేయాలని కూడా ఆయన సూచించారు. ఇటీవల ఎంఎస్ రాజు ఒక కార్యక్రమంలో "భగవద్గీత ప్రజల జీవితాలను మార్చలేకపోయింది" అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో హిందూ సంఘాలు, భక్త సమాజం, రాజకీయ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనతో టీటీడీ బోర్డు సభ్యత్వంపై కూడా వివాదం చెలరేగింది. హిందూ సంస్థలు ఎంఎస్ రాజును బోర్డు నుంచి తొలగించాలంటూ డిమాండ్ చేస్తున్నాయి. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలపై రాజ్యవ్యాప్తంగా తీవ్ర చర్చ నడుస్తోంది.

## తహసిల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించిన ఆర్డిఓ...



**చిన్న శంకరంపేట అక్టోబర్ 31( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని మెదక్ ఆర్ డి ఓ రమాదేవి పరిశీలించారు అనంతరం సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి సాదా బైనామా, దరఖాస్తుల పరిష్కారాలు భూ భారతి, దరఖాస్తులు వద్ద కొనుగోలు కేంద్రాలలో దాన్యం సేకరణ తదితర అంశాలపై వారితో చర్చించారు, పలు రికార్డులను ఆమె పరిశీలించారు,ఈ సందర్భంగా ఆర్డీవో రమాదేవి మాట్లాడుతూ భూభారతి సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులో ఇచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు, పిల్లలు మీ సేవలో పెట్టుకున్న దరఖాస్తులను డాష్ బోర్డుపై ఎలాంటి పెండింగ్ లేకుండా చూసుకోవాలని పిల్లలకు సంబంధించిన సర్టిఫికెట్లు అన్నీ కూడా త్వరితగతిన అందజేయాలని ఆమె తెలిపారు, భరత్ మరియు డెత్ సర్టిఫికెట్లను తరితగర్జన పరిష్కరించి వారికి అందజేయాలని, తాసిల్దార్ కార్యాలయానికి వచ్చిన దరఖాస్తుదారులతో మర్యాదగా మాట్లాడి వారి సమస్యలు పూర్తిగా విని అట్టి సమస్యను పరిష్కరించే కృషి చేయాలని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్లు రాజు, వినయ్ తదితరులు పాల్గొన్నారు

## కార్మికులు అనుభవించే ప్రతిహక్కు ఏఐటీయూసీ కృషి ఫలితమే

**-పనిభద్రత,కనీస వేతనాల అమలు ప్రభుత్వాల బాధ్యత...**
**-సమిష్టి ఉద్యమాలతో హక్కులు సాధించుకోవాలి...**
**-ఏఐటియూసి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఎంఏ రహీం...**

**మధిర,అక్టోబర్31( మన వార్త)** దేశంలో,రాష్ట్రంలో కార్మికులు,ఉద్యోగులు అనుభవించే ప్రతి హక్కు ఏఐటీయూసీ కృషి,పోరాట ఫలితమేనని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంఏ రహీం అన్నారు.శుక్రవారం



సిపిఐ అనుబంధ సంఘం ఏఐటీయూసీ 106 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మధిరలో ఘనంగా జరిగాయి.ఏఐటీయూసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని మధిర పట్టణంలో ఆర్ వి కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న ఏఐటీయూసీ స్తూపం వద్ద ఎంఏ రహీం ఏఐటియూసి జెండాని ఆవిష్కరించారు.అనంతరం ఆ సంఘం మధిర డివిజన్ కార్యదర్శి చెరుకూరి వెంకటేశ్వరావు అధ్యక్షతన జరిగిన సభలో ఎం ఏ రహీం మాట్లాడుతూ,పనిభద్రత,కనీస వేతనాలు అమలు చేయడం పాలకులు, యాజమాన్యాల భాద్యత అని,ఈ భాధ్యతను విస్మరించి పాలనా సాగిస్తున్నారని అన్నారు.కార్మిక వర్గం ఎన్నో పోరాటాలు,ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్ర సర్కార్ నాలుగు కోడులుగా విభజించి కార్మికుల సంక్షేమాన్ని యాజమాన్యాలకు, పారిశ్రామిక వేత్తలకు తాకట్టు పెడుతోందని విమర్శించారు.పారిశ్రామిక వేత్తలకు కేంద్రంలోని మోడీ సర్కార్ ఊడిగం చేయడం మినహా ఈ దేశ ప్రజలకు, కార్మికవర్గానికి చేసింది శూన్యమని అన్నారు.కార్మికులు సమిష్టి ఉద్యమాలు,పోరాటాలతో తమ హక్కులను కాపాడుకోవాలని,నూతన హక్కులు సాధించుకోవాలని,అందుకు కార్మికులను,ఉద్యోగులను చైతన్యవంతం చేసే భాధ్యత ఏఐటీయూసీ నాయకులు, కార్యకర్తలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు పెరుమాళ్ళపల్లి ప్రకాశరావు,ఏఐటియూసి మండల కార్యదర్శి ఊట్ల రామకృష్ణ, నాయకర్,ఎస్ కె కొండ, పాట యూనియన్ నేతలు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఏరియాలో జాతీయ ఐక్యతా దినోత్సవం

**-భారత దేశ తొలి హెూం మంత్రి సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ జయంతి...**


**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 31( మన వార్త ప్రతినిధి) సింగరేణి అక్టోబర్ 31** :కొత్తగూడెం ఏరియాలో జిఎం కార్యలయంలో శుక్రవారం న జాతీయ ఐక్యతా దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం




జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ తొలి హెూం మంత్రి సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐఖ్యతా దినోత్సవం జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. స్వాతంత్ర్యం రాక ముందు మన దేశం అనేక సంస్థానాలుగా ఉండేదని, ఉక్కు మనిషి సర్దార్ పటేల్ కృషి వల్లనే స్వాతంత్ర్యానంతరం అన్ని సంస్థానాల విలీనం జరిగిందన్నారు. ఐఖ్యత గా ఉంటే అన్ని సాదించగలం, ఇదే స్ఫూర్తితో ఐకమత్యంగా సింగరేణి లోనే మన కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడంలో ముందున్నామని అన్నారు ఇంత పెద్ద సంస్థ లో మనందరం ఎన్నో కులాలు, మతాలకు చెందినవారమైనా గాని సమిష్టి కృషితో పనిచేస్తూ ఉత్తమమైన ఫలితాలను పొంది, కంపెనీ పురోభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. అందరూ సమైఖ్యతతో సోదర భావంతో మెలగాలని అన్నారు.ఈ సందర్భంగా డిజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు ఉద్యోగులందరిచే దేశ సమగ్రతను, ఐఖ్యతను, భద్రతను కాపాడటంలో అంకిత భావంతో వ్యవహరించాలని ప్రతిజ్ఞ చేశారు.కొత్తగూడెం ఏరియా లోని అన్ని గనులు డిపార్ట్మెంట్లలో కూడా ఆయా గనుల మేనేజర్లు ఆదిపతులు ఉద్యోగులందరిచే జాతీయ ఐఖ్యతా దినోత్సవ ప్రతిజ్ఞ చేపించారు.ఈ కార్యక్రమంలో జిఎంతో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ వి. మల్లికార్జునరావు, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, అధికారుల సంఘం జనరల్ సెక్రటరీ ఏ.ఉపేంద్ర బాబు ఎస్ఓటు జిఎం జివి కోటిరెడ్డి, డిజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు, డిజిఎం (ఐఈ) ఎన్. యోహాన్, ఇతర విభాగాధిపతులు, అధికారులు జిఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దేశ ఐక్యతకు ప్రతీక సర్దార్ వల్లభాయ్ పటేల్

**మల్యాల, అక్టోబర్ 31 (మన వార్త ప్రతినిధి)** భారతదేశ ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని మల్యాల మండలంలో రాష్ట్రీయ ఏక్తా దివాస్ ను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంగడి బజార్ నుంచి బ్లాక్ చౌరస్తా వరకు పోలీసులు 2కే రన్ నిర్వహించారు. అనేక



సంస్థానాలను దేశంలో విలీనం చేసి భారతదేశాన్ని ఒకే తాటిపైకి తెచ్చిన గొప్ప వ్యక్తి వల్లభాయ్ పటేల్ అని ఎస్సై నరేష్ కుమార్ ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. అలాగే, దేశంలో ఐక్యతను పెంపొందించడంలో పటేల్ కీలక పాత్ర పోషించారని, మనమంతా ఐక్యంగా ఉంటేనే దేశాన్ని కాపాడుకోగలమని ఎస్సై పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బత్తిని శ్రీనివాస్, జనగం శ్రీనివాస్, గాజుల మల్లేశం, నేరెళ్ల శ్రవణ్, బొబ్బిలి వెంకటస్వామి, బండారి రాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన టి పి సి సి రాష్ట్ర నాయకులు చౌదరి సుప్రభాత రావు



**రామయంపేట అక్టోబర్ 31( మన వార్త ప్రతినిధి )** రామాయంపేట మండల కేంద్రంలోని గొల్పర్తి పెద్దమ్మ గుడి వద్ద రామాయంపేట సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని టిపిసిసి రాష్ట్ర నాయకులు చౌదరి సుప్రభాత రావు ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దనే ఉద్దేశంతో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఏ గ్రేడ్ రకానికి 2389 బి గ్రేడ్ రకానికి 2369 రూపాయలు క్వింటాలకు చెల్లించడం జరుగుతుందని, అదేవిధంగా సన్న రకం ధాన్యానికి క్వింటాలకు 500 రూపాయలు బోనస్ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు, రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించుకోవాలని ప్రభుత్వం గిట్టుబాటు ధర చెల్లించడం జరుగుతుందని, రైతులు విక్రయించిన ధాన్యానికి సంబంధించిన డబ్బులు నేరుగా వారి ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు, ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సరాఫ్ యాదగిరి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు గజవాడ నాగరాజు, చిలక గంగాధర్,దేమే యాదగిరి, సుందర్ సింగ్, నాయకులు అల్లాడి వెంకటేష్, చింతల స్వామి, అశ్విని శ్రీనివాస్, మట్టి యాదగిరి, సొసైటీ సీఈవో పుట్టి నర్సింలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ ఐక్యతకు ప్రతీకగా నిలిచిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్




**కోదాడ అక్టోబర్ 31(మన వార్త ప్రతినిధి)** జాతీయ సమైక్యతకు పాటుపడిన మహెూన్నత వ్యక్తి ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని సూర్యాపేట అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి అన్నారు.శుక్రవారం కోదాడ పట్టణ పోలీసుల ఆధ్వర్యం లో నిర్వహించిన రన్ ఫర్ యూనిటీ ర్యాలీ నీ ఆయన ప్రారంభించి మాట్లాడారు. యువత లో జాతీయ భావాలు,దేశ భక్తి నీ పెంపొందించేందుకు జిల్లా పోలీసుశాఖ ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ ఐక్యతకు బలమైన స్ఫూర్తినిచ్చారన్నారు.ఆయన ఆలోచనలతోనే దేశ సమగ్రత సాధ్యమైందన్నారు.పటేల్ ఇచ్చిన స్ఫూర్తితో యువత ముందుకు సాగాలన్నారు. యువత పెడదోవ పట్టకుండా ఉన్నత లక్ష్యాలను సాధించి పటేల్ ఆశయాలను సాధించాలన్నారు.కాగా యువకులు,విద్యార్థులు భారీగా ర్యాలీ లో పాల్గొన్నారు.ఏక్ భారత్ శ్రేష్ట్ భారత్ అనే నినాదాలతో పట్టణం మారు మోగింది. విద్యార్థులు "జై హింద్", "వందే మాతరం" నినాదాలతో పటేల్ స్ఫూర్తిని ప్రతిధ్వనింపజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, పట్టణ సీఐ శివశంకర్, ఎంఈఓ సలీం షరీఫ్, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, ఎస్సైలు హనుమాన్ నాయక్, పులి వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి,సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికవర్గపోరాటంలో ఏఐటీయూసీది అజరామర అధ్యాయం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 31 (మన వార్త ప్రతినిధి )** కార్మికుల హక్కులకోసం 106ఏండ్లుగా పోరాడుతుంది ఏఐటీయూసీనేచట్టాలను నిర్వీర్యంచేస్తున్నకేంద్రంపైకార్మికవర్గంతిరగబడాలిఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషాజిల్లా కేంద్రంలోఘనంగాఏఐటీయూసీ106వఆవిర్భావవేడుకలుభారతదేశ కార్మికవర్గ పోరాట చరిత్రలో ఏఐటీయూసీది



అజరామరమైనఅధ్యాయమని,స్వాతంత్ర్యసమరంలోనూ, ఆ తర్వాత కార్మిక హక్కులకోసం సాగిన ప్రతి ఉద్యమంలోనూఏఐటీయూసీది ప్రముఖమైనపాత్ర అని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎస్ కె సాబీర్ పాషా పేర్కొన్నారు. ఏఐటీయూసీ 106వ ఆవిర్భావదినోత్సవం సందర్బంగా సంఘటిత, సంఘటిత కార్మిక అడ్డాలు, కార్మికవాడల్లో జరిగిన ఉత్సావాల్లో పాల్గొన్నారు. ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం, మున్సిపల్, ఆటో, భవన నిర్మాణ కార్మిక అడ్డాల్లో జెండాలు ఎగురవేసి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా జరిగిన సభల్లో సాబీర్ పాషా మాట్లాడుతూ ఏఐటీయూసీ లక్ష్యం కేవలం జీతాల పెంపు మాత్రమే కాదని, కార్మికుల గౌరవం, సామాజిక భద్రత, సమానత్వంసాధించడమేనని పేర్కొన్నారు. 106ఏండ్ల సుదీర్ఘమైన పోరాట చరిత్రలో కార్మికులకు అనేకహక్కులను సాధించిపెట్టడంతోపాటు సాధించుకున్న హక్కులను పరిరక్షించేదిఏఐటీయూసీనేనని అన్నారు. కార్మికుడు అనుభవిస్తున్న ప్రతి హక్కువెనుక ఏఐటీయూసీ పోరాటం, త్యాగం ఉందన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మికులు, ప్రజలకోసం కాకుండా కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తోందని, హక్కులను, చట్టాలను కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా మారుస్తూ, సవరిస్తూ శ్రామికులకు తీరని అన్యాయం చేస్తోందని, ప్రైవేటీకరణ పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలను ధ్వంసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏఐటీయూసీ పుట్టినరోజు కార్మిక వర్గం యొక్క ఐక్యతకు ప్రతీక అని అన్నారు. రాబోయే రోజుల్లో కార్మిక ఉద్యమాన్ని మరింత బలంగా తీర్చిదిద్దాలని ఏఐటీయూసీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్మికులు సంఘటిత శక్తితో పోరాడితే ఏ ప్రభుత్వమైనా తలవంచక తప్పదని, ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక ధోరణిని ఎదుర్కోవడానికి కార్మికులను చైతన్యవంతం చేసేబాధ్యతను ఏఐటీయూసీ నిర్వర్తిస్తోందన్నారు. కార్యక్రమాల్లో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, కార్యదర్శి గెద్దాడు నగేష్, నాయకులు దమ్మాలపాటి శేషయ్య, వంగ వెంకట్, జి వీరాస్వామి, వి మల్లికార్జునరావు, జక్కుల గట్టయ్య, కె రాములు, కిష్టాఫర్, సందెబోయిన శ్రీనివాస్, హుమాయూన్, ఎస్ నాగేశ్వరరావు, కిష్టాఫర్, కృష్ణయ్య, మాచర్ల శ్రీనివాస్, కె నవీన్, నతగిరి లక్ష్మి, గుడిపాటి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**-సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 31( మనవార్త ప్రతినిధి )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలక్ష్మీదేవిపల్లి మొంథా



తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చంద్ర నరేంద్ర కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని సీతారాంపురం పంచాయతీ నందు వర్షాల వల్ల నష్టపోయిన పంటలను సిపిఐ ప్రతినిధి బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా నరేంద్ర కుమార్ మాట్లాడుతూ తుఫాన్ కారణంగా జిల్లాలో మిర్చి, వరి, పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. తక్షణమే అధికార యంత్రాంగం పంట నష్టాన్ని అంచనా వేసి పరిహారం చెల్లించాలన్నారు. గతేడాది మిర్చి సాగు చేసి నష్టాల పాలైన రైతులు పంట మార్పిడి చేసి ఈ ఏడాది మండలంలో పత్తి పంటను ఎక్కువగా సాగు చేశారన్నారు. అకాల వర్షాలతో పత్తి పంటకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. ఎకరానికి రెండు, మూడు క్వింటాళ్ల దిగుబడి కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. ఇప్పుడు మొంథా తుఫాన్ వలన వరి పంటకు కూడా తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. వెంటనే ప్రభుత్వం నష్ట పోయిన రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సపవత్ రవి, బానోత్ నెహ్రూ, జరుపుల లక్ష్మణ్, బోడ భీముడు, బానోత్ లాలు, దారవత్ నందా, దారావత్ లక్ష్మణ్, బోడా దస్లీ, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# కుల మతాలకు అతీతంగా దేశ ఐక్యతను చాటాలి

**-ఎస్ఐ యం కాశీనాథ్...**

**జహీరాబాద్, అక్టోబర్ 31 (మన వార్త):** రాష్ట్రీయ ఏక్తా దివస్ ను పురస్కరించుకుని జహీరాబాద్ రూరల్ పోలీసులు రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధులు, భారత దేశ మొట్ట మొదటి కేంద్ర హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతిని నందర్భంగా జహీరాబాద్ రూరల్ ఎస్ఐ యం కాశీనాథ్ ఆధ్వర్యంలో ఈ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం ఉదయం 6 గంటలకు సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి హుగ్గెల్లి గ్రామ బైపాస్ రోడ్డు లో గల విశ్వగురువు మహాత్మా బసవేశ్వర విగ్రహం నుండి రంజోల్ లో ఉన్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు రన్ ఫర్ యూనిటీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ర్యాలీని ఉద్యేషించి ఎస్ఐ మాట్లాడుతూ కుల, మత, ప్రాంతాలకు అతీతంగా ప్రజలంతా దేశ ఐక్యతను చాటాలని సూచించారు. ఈ దేశ మొదటి కేంద్ర హోంశాఖ మంత్రి గా, ఉప ప్రధాన మంత్రి గా బాధ్యతలు చేపట్టిన ఆయన స్వయం పరిపాలనలో ఉన్న హైదరాబాద్, జునాఘడ్ సంస్థానాలను స్వాతంత్రం భారత లో విలీనానికి ప్రధాన పాత్ర పోషించి దేశ ఐక్యతకు కృషి చేశారని కొనియాడారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషిని గుర్తిస్తూ ఆయన జయంతిని రాష్ట్రీయ ఏక్తా దివస్ గా దేశ వ్యాప్తంగా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ కమిటి జిల్లా అధ్యక్షులు నరేష్ గౌడ్, ఎస్ఎస్ డి నాయకులు కర్ణం రవికుమార్, స్వచ్ఛంద సంఘాల నాయకులు, పాలిటెక్నిక్ ఎన్ సిసి, ఇతర పాఠశాలల విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




# మొగుడం పల్లిలో ఘనంగా ఏక్తా దివస్




**జహీరాబాద్, అక్టోబర్ 31 (మన వార్త):** జహీరాబాద్ నియోజకవర్గం చిరాగ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిది మొగుడం పల్లి మండల కేంద్రం లో ఏక్తా దివస్ కార్యక్రమాన్ని ఘనంగా జరిపారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా జరిగిన జాతీయ ఐక్యత దినోత్సవం చిరాగ్ పల్లి ఎస్ఐ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా మొగుడం పల్లి కమాన్ వద్ద రన్ ఫర్ యూనిటీ ర్యాలీని ఎస్ఐ ప్రారంభించారు. దేశ ఐక్యతకు ప్రతీకగా నిర్వహించిన రన్ ఫర్ యూనిటీ ర్యాలీలో యువత, విద్యార్థులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు అధికారులు, స్వచ్ఛంద సంఘాల నాయకులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ దేశ సమైక్యతకు ప్రతీకగా నిలిచారని, ఆయన చూపిన మార్గంలో నేటి యువత నడవాలని పిలుపునిచ్చారు.

# కార్మికులందరూ హక్కుల కోసం పోరాటాలకు సిద్ధంగా ఉండాలి

**-చేవెళ్లలో ఘనంగా ఏఐటియుసి 106వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు కే రామస్వామి...**

**చేవెళ్ల : అక్టోబర్ 31 ( మన వార్త ప్రతినిధి)** ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా చేవెళ్ల నియోజకవర్గ కేంద్రంలోని భూపారాట కేంద్రంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐటియుసి రాష్ట్ర సమితి సభ్యులు కె రామస్వామి హాజరై ఏఐటియుసి జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31 వ తేదీన భారతదేశంలో ఏర్పడిన మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటియుసి అని తెలిపారు భారతదేశంలో ఆ రోజుల్లో కంపెనీలలో 10 గంటల పని గంటల విధానం అమలులో ఉండేది అని బాంబేలో నూలు పరిశ్రమలో వేలాదిమంది కార్మికులు చాలీచాలని జీతాలతో అధిక పనిగంటలతో శ్రమ దోపిడీకి గురి అవుతున్న తరుణంలో 1917 వ సంవత్సరంలో రష్యాలో జరిగిన విప్లవము భారతదేశంలో దాని ప్రభావం పడింది రష్యా విప్లవ స్ఫూర్తితో భారతదేశంలో కార్మికులు రైతులు కర్షకులు సంఘటితమై ఒక కార్మిక సంఘంగా ఏర్పడాలి అని లాలా లజపతిరాయ్ అధ్యక్షతన 1920 అక్టోబర్ 31 వ తేదీన ముంబైలో ఏఐటియుసి కార్మిక సంఘం ఏర్పడిందని ఒకపక్క స్వాతంత్ర పోరాటంలో కార్మిక వర్గం పాలుపంచుకుంటూ కార్మిక హక్కులకు సాధనకై పోరాటం చేస్తూ స్వాతంత్రం రాక పూర్వమే 44 రకాల కార్మిక చట్టాలను సాధించడం జరిగిందని ఎనిమిది గంటల పని విధానము సాధించడం జరిగిందని పేర్కొన్నారు దేశంలో 106 సంవత్సరాల ఘన చరిత్ర కలిగిన కార్మిక సంఘం ఏదైనా ఉంది అంటే అది ఒక్క ఏఐటియుసి అని కొనియాడారు కానీ ఈరోజు దేశంలో మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికులపై దాడి చేయడం మొదలు పెట్టినాడని కార్పొరేట్ శక్తులకు పెట్టుబడుదారి శక్తులకు కొమ్ము కాస్తూ 44 రకాల చట్టాలను నాలుగు కోడులుగా చేసి కార్మిక వర్గానికి తీవ్రమైన అన్యాయం చేశాడని పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాలను తొలగించి వాటి స్థానంలో 12 గంటల పని దినాలను తీసుకువచ్చాడని భవిష్యత్తులో కార్మిక వర్గం తగిన బుద్ధి మోడీ ప్రభుత్వానికి చెబుతుందని తెలిపారు కార్మికులకు ఈఎస్ఐ పీఎఫ్ బోనస్ గ్రాటివిటీ మొదలగు సౌకర్యాలను యాజమాన్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు కార్మిక వర్గం అంతా సంఘటితం కావలసిన ఆవశ్యకత ఏర్పడిందని భవిష్యత్తు పోరాటాలకు కార్మిక వర్గం సిద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏం ప్రభు లింగం ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బూల్ ఏఐటియుసి జిల్లా కౌన్సిల్ సభ్యురాలు వడ్ల మంజుల బికేఎంయు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి శంకర్పల్లి మండల పార్టీ కార్యదర్శి సుధీర్ ఏఐటీయూసీ నాయకులు శౌరీలు బాబు పెంటయ్య సత్తయ్య సుధాకర్ గౌడ్ నరసయ్య అంజమ్మ వెంకటమ్మ హసన్ శ్రీను షాబాదు నర్సింలు జయమ్మ స్వరూప నరసింహులు తదితరులు పాల్గొన్నారు



## ఇందిరాగాంధీ సంస్కరణలు దేశానికి ఆదర్శం : చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



**చేవెళ్ల: అక్టోబర్ 31(మన వార్త ప్రతినిధి)** స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా చేవెళ్ల పట్టణంలోని ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించిన చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ చేపట్టిన సంస్క రణలు, విప్లవాత్మక నిర్ణయాలు దేశాభివృద్ధిలో ఆదర్శ నీయంగా నిలుస్తున్నాయన్నారు. పేదల పాలిట పెన్నిధిగా నిలిచిన మహావ్యక్తి మాజీ ప్రధాని ఇందిరా గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉక్కు మహిళ మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రిఇందిరాగాంధీ 41 వ వర్ధంతి

**-స్వర్గీయ ఇందిరాగాంధీకి ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు...**

**మధిర, అక్టోబర్ 31( మన వార్త ):** మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మన భారతదేశ మొట్ట మొదటి మహిళా ప్రధాన మంత్రి,భారతరత్న , ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరాగాంధీ 41 వ వర్ధంతిని పురస్కరించుకొని మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం 20 సూత్రాల పథకాన్ని ప్రవేశపెట్టిన మహోన్నత వ్యక్తి ఇందిరాగాంధీ అని, బ్యాంకులను జాతీయం చేసి పేద ప్రజలకు బ్యాంకింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చిన గొప్ప వ్యక్తి అని, ఆమె చేసిన సేవలు మరువలేనివి అని, కొనియాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారి ఆశయాలను కొనసాగించి బడుగు బలహీన వర్గాల కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి మండల కిసాన్ సేల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చిరామయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ బాణావత్ వెంకటరమణ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, నిడమనూరు వంశీకృష్ణ, మువ్వ వెంకయ్య బాబు, పత్తేపరపు సంగయ్య, పట్టణ మైనార్టీసెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్ బీసీ సెల్ అధ్యక్షులు బిట్ర ఉద్దండయ్య డివిజన్ కమిటీ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు బండారు నరసింహారావు మోదుగు బాబు రామారావు,దోర్నాల సునీల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంపసాల రామకృష్ణ, జాకీర్ హుస్సేన్, యన్నం కోటేశ్వరరావు, మొండితోక సుధాకర్, దేవి శెట్టి రంగా, చల్లా శ్రీనివాసరెడ్డి, చేకూరి నాగార్జున, దూదేకుల జానీ మొదలవారు పాల్గొన్నారు.



# ఏబీవీపీ ఆధ్వర్యంలో బిక్షాటన చేపట్టిన విద్యార్థులు...



**చేగుంట అక్టోబర్ 31( మన వార్త ప్రతినిధి )**చేగుంట మండల కేంద్రంలో ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలంటూ ఏబీవీపీ ఆధ్వర్యంలో భిక్షాటన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రశాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల స్కాలర్షిప్లు మరియు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు, ఫీజు రీయింబర్స్మెంట్ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులను మానసిక ఆందోళన గురి చేస్తుందని రాష్ట్రంలో దాదాపు 8500 కోట్ల స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్లో ఉన్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచినప్పటికీ ఇప్పటికీ ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్లు మంజూరు చేయకపోవడం సిగ్గుచేటని ఆయన అన్నారు, గత రెండు సంవత్సరాలుగా స్కాలర్షిప్ విడుదల చేయాలని విద్యార్థులు మొరపెట్టుకున్నప్పటికీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు ప్రవర్తించడం సిగ్గుచేటని ఆయన అన్నారు, ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే విద్యార్థుల స్కాలర్షిప్లు ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు, లేకపోతే రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా మరో తెలంగాణ ఉద్యమంల స్కాలర్షిప్ ల కోసం పోరుకు సిద్ధమవుతామని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో రామకృష్ణ, శివ, శ్రవణ్, విక్రమ్, రాజేష్, హేమంత్, దేవేందర్, జశ్వంత్, సంపత్, శరత్, తదితరులు పాల్గొన్నారు

## ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు చిరస్మరణీయం ఎస్ఐ సృజన




**నార్సింగి అక్టోబర్ 31( మన వార్త ప్రతినిధి )**భారత దేశ ఉప ప్రధాని, కేంద్ర హోంశాఖ మంత్రి స్వర్గీయ సర్దార్ వల్లభ భాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా నార్సింగి పట్టణం కేంద్రంలో ఎస్ఐ బీమరి సృజన ఆధ్వర్యంలో శుక్రవారం 2 కే రన్ నిర్వహించారు. 2కే రన్ లో యువత స్వచ్ఛందంగా పాల్గొని స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి మొదలైన రన్ పట్టణం గుండా సాగుతూ శివాజీ చౌరస్తా వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఎస్ఐ సృజన మాట్లాడుతూ ఉక్కు మనిషి, భారత ఉప ప్రధాని స్వర్గీయ సర్దార్ వల్లభభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ప్రజలందరూ ఐక్యమత్యంగా ఉండడం కోసమే ఏక్తా దివస్ పేరుతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశం ఐక్యంగా ఉండటానికి సర్దార్ వల్లభభాయ్ పటేల్ ఎంతో కృషి చేశారని, యువత ఆయనను జీవితాన్ని, ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ప్రముఖ స్వాతంత్ర్య యోధుడిగానే కాకుండా స్వాతంత్ర్యానంతరం సంస్థానాలు భారతదేశములో విలీనం కావడానికి గట్టి కృషిచేసి సఫలుడై ప్రముఖుడిగా పేరుపొందారు. హైదరాబాదు, జునాగఢ్ లాంటి సంస్థానాలు భారతదేశములో విలీనం చేసిన ఘనత ఇతనికే దక్కుతుందని, భారత రాజ్యాంగం రచనలో ప్రముఖ పాత్ర వహించాడు. రాజ్యాంగ రచనలో అతిముఖ్యమైన ప్రాథమిక హక్కుల కమిటీకి చైర్మెన్గా వ్యవహరించాడని అయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది బాలరాజు, ఖాజా జహంగీర్, స్వామి, అజ్జు, నాయకులు రమేష్ యాదవ్, మైలారం లక్ష్మణ్, విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు...



**నిజాంపేట అక్టోబర్ 31 ( మన వార్త ప్రతినిధి )**నిజాంపేట మండల కేంద్రంలో దివంగత మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ 41వ వర్ధంతి సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా ప్రధాని భారతరత్న సర్గీయ ఇందిరాగాంధీ ని స్మరించుకోవడం గొప్ప విషయమని ఆమె దేశానికి చేసిన సేవలు గొప్పవని ఆమె ఆశ సాధనకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, పట్టణ అధ్యక్షులు కొమ్మాట బాబు, వై వెంకటేశం, సుధాకర్,అంజిరెడ్డి, ఆంజనేయులు, భూమా గౌడ్, బన్నీ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రణవ్ బాబు

**- రైతు ప్రభుత్వంలో రైతులను ఆదుకుంటాం...**
**- సీఎం రేవంత్ రెడ్డి హుస్నాబాద్,హుజురాబాద్ ప్రాంతాలలో ఎరియల్ సర్వే...**
**- ప్రభుత్వానికి ఇప్పటికే ప్రాథమిక నివేదిక అందజేశాం...**

**కమలాపూర్ అక్టోబర్ 31 మన వార్త ప్రతినిధి** మొంథా తుఫాన్ ద్వారా నష్టపోయిన రైతులను ఆదుకుంటామని ఇప్పటికే ప్రభుత్వానికి ప్రాథమిక అంచనా పంపించామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. శుక్రవారం కమలాపూర్ మండల పరిధిలోని అంబాల, కమలాపూర్, బత్తివానిపల్లి - కమలాపూర్,ఉప్పల్-దేశరాజ్ పల్లి,కన్నూరు గ్రామాలలో పంట నష్టం జరిగిన ప్రాంతాలను,రోడ్లను స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు..కోతకు వచ్చిన సమయంలో ఇలా జరగడం బాధాకరమని,ఇప్పటికే ఐకెపి సెంటర్లలో కొనుగోలు ప్రారంభించామని,ప్రభుత్వం రైతులపట్ల చిత్తశుద్దిగా ఉందని అన్నారు. శుక్రవారం రోజున వరంగల్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి,హుజూరాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా నష్టపోయిన ప్రాంతాలను ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించాలని కోరామని,పూర్తిస్థాయి నివేదిక ఆధారంగా మొంథా తుఫాన్ నష్టంపై ప్రభుత్వానికి పూర్తి స్థాయి నివేదిక అందజేస్తామని అన్నారు. పలువురు రైతులు ప్రణవ్ ను చూడగానే కన్నీరు పెట్టుకోగా అండగా ఉంటామని అధైర్యపడవద్దు అని భరోసాను అందించారు. అధికారులతో ఫోన్ లో మాట్లాడిన ప్రణవ్. తుఫాన్ నష్టంపై అంచనా వేసి యుద్ధ ప్రాతిపదికన తెగిన కల్వర్టులు,రోడ్ లను మరమ్మతు చేపట్టాలని,మిల్లర్లు సకాలంలో వడ్లు కొనుగోలు చేపట్టాలని అధికారులను కోరారు ప్రణవ్ దీనికి సంబంధించి అధికారులతో ఆయన ఫోన్ లో సంభాషించారు.



## రన్ ఫర్ యూనిటీ ర్యాలీని ప్రారంభించిన డీఎస్పీ

**జహీరాబాద్, అక్టోబర్ 31 (మన వార్త):** జహీరాబాద్ డిఎస్పీ, సైదా నాయక్, సిఐ శివలింగం లు శుక్రవారం ఉదయం జహీరాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్ ముందు జండా ఊపి రన్ ఫర్ యూనిటీ ర్యాలీని ప్రారంభించారు. పట్టణ ఎస్ఐ కె వినయ్ కుమార్ ఆధ్వర్యంలో భారత దేశ మొదటి హెూంశాఖ మంత్రి



సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతిని పురస్కరించుకుని భారత్ ఏక్తా దీవస్ సందర్భంగా ఈ ర్యాలీని నిర్వహించారు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ దేశంలో ఉన్న కొన్ని సంస్థానాలు స్వయం పరిపాలన కొనసాగించాయి. ఈ సందర్భంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రధాన పాత్ర పోషించి హైదరాబాద్, జునాఘడ్ సంస్థానాలను దేశంలో విలీనం చేయించారు. పటేల్ చేసిన కృషికి చిహ్నంగా ఆయన జయంతి రోజున రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పోలీసు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, ఉద్యోగస్తులు, వైద్యులు, యువకులు, విద్యార్థులు పోలీసు అధికారులు, సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పంటల నష్టంపై సర్వేచేపట్టి నివేదిక అందించండి

**-పంటనష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళతా...**
**-రైతులకు జరిగిన నష్టంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలి...**
**-అధికారులు యుద్ధప్రాతిపదికన నష్టనివారణ చర్యలు చేపట్టాలి...**
**-కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు...**
**-దెబ్బతిన్న పంటలను అధికారులతో కలిసి క్షేతస్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 31 (మన వార్త ప్రతినిధి)** సుజాతనగర్ మొంథా తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలు, వరదలతో వేలాది ఎకరాల పంటలు దెబ్బతిని రైతులు నష్టాలఊబిలో కూరుకుపోయారని, పంటలు నష్టపోయిన దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. సుజాతనగర్ మండల పరిధిలోని పలుగ్రామాల్లో శుక్రవారం అయన పర్యటించి క్షేత్రస్థాయిలో దెబ్బతిన్న పంటలను పరిశీలించి జరిగిన నష్టాన్ని రైతులను అడిగి గెలుసుకున్నారు. ఈ సందర్బంగా కూనంనేని మాట్లాడుతూ భారీ వర్షాలు, వదల కారణంగా జరిగిన పంటల నష్టంపై యుద్ధప్రాతిపదికన సర్వే చేపట్టి పూర్తి చేయాలనీ, నష్టనివేదికను ప్రభుత్వానికి అందించాలని ఆదేశించారు. జరిగిన నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిహారంకోసం వత్తిడి తెస్తానని తెలిపారు. అప్పులుచేసి



సాగుచేసిన రైతులకు తగిన ప్రతిఫలం దక్కకుండా ఆర్థికంగా దెబ్బతిన్నారని, జరిగిన నష్టంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. వర్షాలతో దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులు, విద్యుత్ పునరుద్ధరణపనులు తక్షణమే పూర్తి చేయాలని, ఇండ్లు కోల్పోయి నిరాశ్రయులైన పేదలకు పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, తహసీల్దార్ కృష్ణ ప్రసాద్, ఎంపిడివో భారతి, వ్యవసాయశాఖ అధికారిని నర్మదా, కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, మండె హన్మంతరావు, సిపిఐ జిల్లా నాయకులు సలిగంటి శ్రీనివాస్, భూక్యా దస్రు, కొమారి హన్మంతరావు, తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ నిర్ణయాలు సాహసోపేతం

**కోదాడ అక్టోబర్ 31(మన వార్త ప్రతినిధి)** దేశసమగ్రత,సమైఖ్యత, రక్షణకోసం సర్దార్ వల్లభాయి పటేల్ సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారని ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ అన్నారు.శుక్రవారం మునగాల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సర్ధార్ వల్లభాయి పటేల్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దేశ సమైక్యత కోసం పాటుపడిన ఉక్కు మనిషి సర్దార్ పటేల్ అని కొనియాడారు.ఆయన దేశం కోసం చేసిన సేవలను గుర్తు చేశారు. స్వాతంత్ర్య సమరయోధులు, మొట్టమొదటి కేంద్ర హెూం శాఖ మంత్రి వల్లభాయి పటేల్ వెలకట్టలేని సేవలందించారని కొనియాడారు.ఉక్కుమనిషీగా ప్రజల హృదయాల్లో నిలిచారన్నారు.ఉక్కుమనిషగా పేరొందిన ఆయన జీవిత చరిత్ర, కఠోర దీక్షను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వదేశీ సంస్థానాలను భారత దేశంలో విలీనం చేసి ఉక్కు మనిషిగా గుర్తింపు పొందారని ఆయన అన్నారు.

## హజ్రత్అమినోద్దిన్ ఔలియా 121 వ గందోత్సవ ఏర్పాట్లు



**కల్వకుర్తి. అక్టోబర్ 31 మన వార్త ప్రతినిధి** ఉరుకొండ మండలం కోరుకొండ పేట లోజరగనున్నహజ్రత్అమినోద్దిన్121వ ఉర్సు పోస్టర్ ను జమా మస్జిద్ దర్గా కమిటీ సభ్యులతో పాటు మైనార్టీ సోదరులు కలిసి పోస్టర్ విడుదల చేశారు.దర్గా కమిటీ సభ్యులుమాట్లాడుతూ ఎంతో మహిమగల హజ్రత్అమినోద్దిన్ ఔలియా ఉర్సు సందర్భంగా పట్టణాల నుండి గ్రామాల నుండి తండోపతండాలుగా ప్రజలు కుల మతాలకు అతీతంగా దర్గా వద్దకు రావడం జరుగుతుందని వారు కోరుకున్న కోరికలు నెరవేర్చే దర్గాగా ప్రసిద్ధిగాంచిందని నవంబర్ 8న గందోత్సవం 9న దీపారాధన 10న ఖతం కురాన్ కార్యక్రమాలుఉంటాయని వారు తెలిపారు.ఊరుకొండ మండల చుట్టుపక్కల గ్రామాల ముస్లిం మైనార్టీ సోదరులు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి గంధోత్సవాన్ని విజయవంతం చేయవలసిందిగా దర్గా కమిటీ సభ్యులు కోరారు.

## తనిఖీ కమిటీల పేరుతో ఉపాధ్యాయులను విద్యా బోధనకు దూరం చేయొద్దు

**-పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ...**

**జగిత్యాల అక్టోబర్ 31 మన వార్త ప్రతినిధి** జగిత్యాల జిల్లాలోని ప్రభుత్వ, జిల్లాపరిషత్ పాఠశాలలో పర్యవేక్షణ పేరుతో ఉపాధ్యాయుల



కమిటీలు వేసి దాదాపు జిల్లా వ్యాప్తంగా 54 మంది ఉపాధ్యాయులను తనిఖీ కమిటీలు సభ్యులుగా వేసి విద్యా బోధనకు దూరం చేయడం సబబు కాదని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినిపెల్లి ఆనంద్ రావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల కొత్తవాడ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రంగు ప్రభాకర్ పదవి విరమణ సన్మాన మహెూత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరై అధ్యక్షులు మాట్లాడుతూ జిల్లాలో 10 తనిఖీ కమిటీలు దాదాపు 54 మంది ఉపాధ్యాయులు విద్యా సంవత్సరం చివరి వరకు జిల్లా వ్యాప్తంగా తనిఖీలు చేసి ఉపాధ్యాయులు పనిచేసిన పాఠశాలకు దూరం ఎక్కువ కావడం వల్ల విద్యా బోధన కుంటుపడుతుంది .అందుకే జిల్లాలో ఖాళీగా ఉన్న పర్యవేక్షణ అధికారి పోస్టులను భర్తీ చేసి తనిఖీలు చేయాలని కోరారు. ప్రభాకర్ సేవలను కొనియాడుతూ అనంతరం ప్రభాకర్ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రాజకిషన్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జగదీశ్వర్ రావు ,తిరుపతి, ఉపాధ్యాయులు శోభన్ అనిత,వేణు గోపాల్ ,మహేందర్ రమేష్ ,ఆలీం,వాసు,తిరుపతి అక్బర్ దివ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసాయిబాబా నగర్ కాలనీలో డ్రైనేజ్ లీకేజీ ప్రజలకు తలనొప్పిగా మారింది

**-అల్వాల్ పరిధిలో జిహెచ్ఎంసి, హెచ్ఎమ్డబ్ల్యుఎస్ఎస్బీ మధ్య బాధ్యతల తిప్పలు...**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అక్టోబర్ 31 మన వార్త :**అల్వాల్ పరిధిలోని 133 డివిజన్ మచ్చ బొల్లారం శ్రీ సాయిబాబా నగర్ కాలనీ



ప్రజలు గత ఐదు నెలలుగా తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు.ఈ కాలనీ నుంచి లయోలా కాలేజ్ రోడ్ వైపు వెళ్లే ప్రధాన రహదారిపై డ్రైనేజ్ లీకేజీ సమస్య తీవ్రరూపం దాల్చింది.కాలనీలోని డ్రైనేజ్ వ్యవస్థ చిన్న పరిమాణంలో ఉండటంతో, వర్షాకాలంలోనే కాకుండా పొడి కాలంలో కూడా మురుగు నీరు రోడ్లపైకి వస్తోంది. ఫలితంగా దుర్వాసన, దోమల పెరుగుదలతో పాటు వాహనదారులు, విద్యార్థులు, పాదచారులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.స్థానికులు పలుమార్లు జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగంకు, హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు అధికారులకు ఫిర్యాదులు చేసినా, పరిష్కారం లభించలేదు. ఒకరిపై ఒకరు బాధ్యతను మోపుకుంటూ ఈ రెండు శాఖలు కాలయాపన చేస్తుండటంపై ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## డ్రంకెన్ డ్రైవ్‌లపై హైకోర్టు కీలక తీర్పు




**మధిర,అక్టోబర్31( మన వార్త):**మద్యం తాగి వాహనాలునడిపేవారిపై ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే.ఎక్కడికక్కడ చెక్ పోస్టులు ఏర్పాటు చేసి వాహనదారులను పోలీసులుతనిఖీ చేస్తుంటారు.ఇందులో భాగంగా బ్రీత్ అనలైజర్ టెస్టును నిర్వహిస్తుంటారు.ప్రభుత్వ సంస్థలు నిర్ణయించిన మోతాదు కంటే ఎక్కువగా సేవించినట్లయితే ఆ వాహనదారుడు లేదా డ్రైవర్ పై కేసు నమోదు చేస్తుంటారు.తాజాగా మందుబాబులపై తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది.ఒక వ్యక్తిపై బ్రీత్ అనలైజర్ టెస్ట నిర్వహించి అతను మద్యం తాగాడని నిర్ధారించడాన్ని న్యాయస్థానం తప్పుబట్టింది.కేవలం బ్రీత్ అనలైజర్ టెస్టుతోనే ఫలానా వ్యక్తి మద్యం తాగాడని కేసు నమోదు చేయడం సబబు కాదని వ్యాఖ్యానించింది.అది కేవలం ప్రాథమిక నిర్ధారణ కోసమే అని పేర్కొంది.ఆ తర్వాత యూరిన్ టెస్ట, బ్లడ్ టెస్టులు నిర్వహించి అక్కడ వచ్చిన ఫలితం ఆధారంగా వ్యక్తి మద్యం సేవించాడా లేదా అనేది నిర్ధారించాలని కోర్టు స్పష్టం చేసింది. ఖమ్మం జిల్లా మధిరకు చెందిన వెంకటి అనే వ్యక్తి మధిర టీజీఎస్ఆర్టీసీ డిపోలో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు.అయితే తాను మద్యం సేవించాడున్న కారణంగా అతన్ని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం గత ఏడాది ఏప్రిల్ 25 న విధుల నుంచి డిస్మిస్ చేసింది.దీంతో ఆయన హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా దానిని ధర్మాసనం విచారించింది.బ్లడ్ టెస్ట,యూరిన్ టెస్టులు చేయకుండా కేవలం బ్రీత్ అనలైజర్ టెస్టుతో ఒక వ్యక్తి మద్యం సేవించారని నిర్ధారించలేమని జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు వ్యాఖ్యానించారు.బ్రీత్ అనలైజర్ టెస్ట ద్వారా మద్యం తాగాడని నిర్ధారిస్తూ ఉద్యోగం నుంచి తొలగించడం సబబు కాదన్నారు.తొలగించిన డ్రైవర్ ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఆర్టీసీ అధికారులకు కోర్టు ఉత్తర్వులు జారీ ఇచ్చింది.

## జిల్లా స్థాయి అండర్ 17 కబడ్డీ కీ ఎంపికైన శ్రీనిధి విద్యార్థులు



**మధిర, అక్టోబర్ 31( మన వార్త):**స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి క్రీడల్లో శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి ఓవరాల్ ఛాంపియన్లుగా నిలిచారు. క్రీడా విభాగాల్లో చక్కని ప్రదర్శన కనబరచి పాఠశాలకి గౌరవాన్ని తీసుకొచ్చారు. ముఖ్యంగా అండర్ 17 కబడ్డీ విభాగంలో మొత్తం ఆరుగురు విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది.ఈ సందర్భంగా స్కూల్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ప్రిన్సిపల్ బి. అంజన్ బాబు, డైరెక్టర్ చందు ఎంపికైన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు జిల్లా స్థాయి పోటీల్లో కూడా ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక అవ్వాలని ఆశాభావం వ్యక్తం చేశారుఅండర్ 17 కబడ్డీ బాలికల విభాగం బి. ఉదయశ్రీ, ఎస్. బాలపోర్ణిక,ఎం. మౌనిక వై. నవ్య రెడ్డి,అండర్ 17 కబడ్డీ బాలుర విభాగం డి. నాగఅఖిల్,ఎస్.డి. అహ్మద్, విద్యార్థులు ఎంపికైనారు. 2 వ తారీకు సర్దార్ పటేల్ స్టేడియం జరుగు అండర్ 17 విభాగంలో బాలురు పాల్గొంటారు. గర్ల్స్ 3వ తారీకు తనికెళ్ల జరుగు అండర్ 17 గర్ల్స్ విభాగంలో పాల్గొంటారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డి. శ్రీనివాసరావు, పి.డి. మరియు పి.ఇ.టీ.లు ప్రవీణ్ కుమార్, శివ, కరిష్మా అలాగే ఉపాధ్యాయ బృందం పాల్గొని విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో విజయాల కోసం శుభాకాంక్షలు తెలియజేసింది.

## ధాన్యం కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్...

**-ధాన్యం తేమ శాతం చూసి కాంటావేసి కొనుగోలు చేయాలి...**

**-సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 31 / మన వార్త జిల్లా ప్రతినిధి** రైతులు పండించిన ధాన్యం కుప్పలు తేమ శాతం చూసి వెంటనే కాంటావేసి కొనుగోలు చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్



సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం టంగుటూరు పి.ఏ.సి.ఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని , మందనపల్లి గ్రామంలో ఎఫ్.పి.ఓ ఆధ్వర్యంలో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కేంద్రంలో ధాన్యం ఆరబోసిన రైతులతో మాట్లాడుతూ ఎన్ని రోజులు అయింది వచ్చి , ఎన్ని ఎకరాలు వేశారు , మొన్న కురిసిన వర్షానికి ఏమైనా ధాన్యం తడిసిందా అని అడిగి తెలుసుకున్నారు. రైతు మూడు నాలుగు రోజులు అయిందని తెలిపారు. ధాన్యం ఆరబోసిన తేమశాతం వచ్చే సమయానికి వర్షం రావడంతో మళ్లీ కొంచెం తడిసిందని తెలిపారు. రెండు రోజులు ఎండలు బాగా రావడంతో ధాన్యం ఆర బెడుతున్నామన్నారు. ఉదయం వచ్చి తేమ శాతం చూసి సాయంత్రం ధాన్యం కొనుగోలు కాంటాకి వేస్తామని అధికారులు తెలియజేశారన్నారు. ఎండ వస్తున్నందున తేమ శాతం వచ్చిన ధాన్యం ఎంత ఉంటే అంత రాత్రి అయినా ఉండి కాంటా వేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కేంద్రానికి ఇప్పటివరకు ఎంత ధాన్యం వచ్చింది , తేమ శాతం వచ్చిన ధాన్యం ఎన్ని కుప్పలు ఉన్నాయని , ఇప్పటివరకు ఎంత కొనుగోలు చేశారని అడిగి తెలుసుకున్నారు. ధాన్యం యొక్క తేమశాతాన్ని జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. తేమశాతం మిషన్లు సరిగ్గా చూపిస్తున్నాయా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. ట్యాబ్ ఎంట్రీలు మొత్తం ఎప్పటికప్పుడు పూర్తి చేస్తున్నారా..అని అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు చేసిన ధాన్యం రైతుల ఎకౌంట్లో డబ్బులు వచ్చాయా అని అడగగా 50 మంది రైతులు డబ్బులు వచ్చాయని , జిల్లా కలెక్టర్ కు తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని లారీలు ద్వారా తక్షణమే మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి...



**-చెల్పూరి రాము...**

**జమ్మికుంట, అక్టోబర్ 31( మన వార్త ప్రతినిధి):** మెంథా తుపాను వల్ల పంట నష్టపోయిన రైతులందరికీ ఎకరానికి 50 వేలు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము డిమాండ్ చేశారు. ఇల్లంధకుంట మండల లో వివిధ గ్రామాలలో దెబ్బతిన్న పంట పొలాలను శుక్రవారం తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెంథా తుపాను రైతులకు కన్నీరు మిగిల్చిందని, రైతులు రెక్కలు ముక్కలు చేసుకుని ఆరుగాల%శ్% కష్టపడి పంటలు పండిస్తే పంట చేతికి వచ్చే సమయంలో తుఫానుల వల్ల పంటలు నష్టపోయిన రైతాంగానికి భరోసాగా ఉండాల్సిన ప్రభుత్వం ఎకరానికి రూ 10 వేలు ఇస్తామనడం సిగ్గుచేటు అని అన్నారు. మూలిగేనక్కపై తాటి పండు పడ్డ విధంగా ప్రభుత్వం విధానం ఉందని ఎద్దేవ చేశారు. ఇల్లంధకుంట మండలంలో అన్ని గ్రామాల్లో వరి, పత్తి, పంటలు చేతికొచ్చే దశలో సుమారు 2500 ఎకరాలలో పూర్తిగా దెబ్బతిన్నదని, ప్రభుత్వం వెంటనే వ్యవసాయ అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలన చేయించి నష్టపోయిన రైతులందరికీ ఎకరానికి రూ 50 వేలు నష్టపరిహారం చెల్లించి రైతంగాని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం ఇల్లంధకుంట మండల కార్యదర్శి తిప్పరపోయిన శ్రీకాంత్, రైతులు చింతల కౌశిక్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## తీవ్రంగా గాయపరిచిన వ్యక్తికి మూడు సంవత్సరాల జైలు శిక్ష



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 31 (మనవార్త ప్రతినిధి):** తన ప్రత్యర్థిని తీవ్రంగా గాయపరిచిన కేసులో నిందితుడికి మూడు సంవత్సరాల కారాగార శిక్ష, రూ. 10,000 జరిమానా విధిస్తూ కొత్తగూడెం ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కె.కిరణ్‌కుమార్ శుక్రవారం తీర్పు వెల్లడించారు. కేసు వివరాల్లోకి వెళితే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం గిరిప్రసాద్ కాలనీకి చెందిన మునుగుపాటి మంగమ్మ తన ఫిర్యాదులో తెలిపిన ప్రకారం కోటమ్మ అనే మహిళా తన భర్త రాంబాబుతో అక్రమ సంబంధం పెట్టుకొని అదే కాలనీలో ఇల్లు కట్టించి ఉంచిందని, అనంతరం కోటమ్మ మరో వ్యక్తి గోరంట్ల లక్ష్మీనారాయణతో సంబంధం పెట్టుకోవడంతో తగాదాలు మొదలయ్యాయని తెలిపింది. ఈ క్రమంలో 2019 జూన్ 24న మధ్యాహ్నం రాంబాబు పనులు ముగించుకొని ఇంటికి వస్తుండగా లక్ష్మీనారాయణ కోపంతో తన వద్ద దాచిన కత్తితో అతడిని పొడిచి తీవ్రంగా గాయపరిచాడు. గాయపడిన రాంబాబును కొత్తగూడెం ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందించగా, చుట్టుపక్కల వారు సంఘటనను చూసి నిందితులు అక్కడి నుంచి పారిపోయారు. ఈ ఘటనపై మంగమ్మ ఫిర్యాదు మేరకు అప్పటి చుంచుపల్లి ఎస్ఐ కే.నరేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు పూర్తి చేసి కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. విచారణ సందర్భంగా తొమ్మిది మంది సాక్షుల వాంగ్మూలాలు వినిపించబడ్డాయి. సాక్ష్యాధారాలు, వాంగ్మూలాల ఆధారంగా గోరంట్ల లక్ష్మీనారాయణపై నేరం రుజువుకాగా కోర్టు మూడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ. 10,000 జరిమానా, జరిమానా చెల్లించని పక్షంలో మూడు నెలల అదనపు జైలు శిక్ష విధించింది. కాగా పునుగుపాటి కోటమ్మపై నేరం రుజువు కాలేదని కోర్టు ఆమెను విముక్తి కల్పించింది. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరఫున కారం రాజారావు వాదనలు వినిపించగా, దర్యాప్తులో లక్ష్మీదేవిపల్లి ఎస్ఐ జి.రమణారెడ్డి, కోర్టు నోడల్ ఆఫీసర్ డి.రాఘవయ్య, లైజాన్ ఆఫీసర్ ఎం.శ్రీనివాస్, పి.సి.ఎస్.అశోక్ తదితరులు సహకరించారు.

### చిన్న శంకరంపేట లో విషాదం 18 నెలల చిన్నారి నీటిబకెట్ లో మునిగి మృతి...



**చిన్న శంకరంపేట అక్టోబర్ 31( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండల కేంద్రంలో విషాదం చోటుచేసుకుంది, (18) నెలల చిన్నారి నీటి బకెట్ లో మునిగి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది మండల కేంద్రానికి చెందిన గుడిబండ స్వప్న కూతురు రుచిత ఇంటి వద్ద ఆడుకుంటూ నీటి బకెట్ దగ్గరికి వెళ్లి బకెట్లో మునిగి మృతి చెందింది, ఇంటి ముందు ఆడుకుంటుండగా బయటకు వెళ్లి వచ్చేవరకు నీటి బకెట్లో మునిగి ఊపిరాడక రుచిత మృతి చెందినట్లు అమ్మమ్మ అంజమ్మ తెలిపింది.

## రన్ ఫర్ యూనిటీ ర్యాలీని ప్రారంభించిన సీఐలు నాగార్జున విష్ణువర్ధన్ రెడ్డి




**కల్వకుర్తి అక్టోబర్ 31 మన వార్త ప్రతినిధి** కల్వకుర్తి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా దగ్గర శుక్రవారం ఉదయం జండా ఊపి రన్ ఫర్ యూనిటీ రెండు కిలోమీటర్ల ర్యాలీ కల్వకుర్తి సీ.ఐ.నాగార్జున వెల్దండ సీ.ఐ. విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో భారత దేశ మొదటి హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతిని పురస్కరించుకుని భారత్ ఏక్తా దీవస్ సందర్భంగా ఈ ర్యాలీని నిర్వహించారు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ దేశంలో ఉన్న కొన్ని సంస్థానాలు స్వయం పరిపాలన కొనసాగించాయి. ఈ సందర్భంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రధాన పాత్ర పోషించి హైదరాబాద్, జునాఘడ్ సంస్థానాలను దేశంలో విలీనం చేయించారు. పటేల్ చేసిన కృషికి చిహ్నంగా ఆయన జయంతి రోజున రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సీ.ఐ.లు నాగార్జున. విష్ణువర్ధన్ రెడ్డి. తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి సబ్ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల ఎస్ఐలు. కల్వకుర్తి సీఐ. వెల్దండసీఐ. ఉద్యోగస్తులు, వైద్యులు,యువకులు, విద్యార్థులు పోలీసు అధికారులు,సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రిటైర్మెంట్ ఉద్యోగుల బెనిఫిట్స్ వెంటనే ఇవ్వాలి...

**-డీ టీ ఎఫ్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి...**

**జమ్మికుంట, అక్టోబర్ 31( మన వార్త ప్రతినిధి):** రిటైర్మెంట్ ఉద్యోగుల బెనిఫిట్స్ వెంటనే ఇవ్వాలని ఆవాల నరహరి కోరారు.




సిరిసేడు ప్రాథమిక పాఠశాలలో ఎస్.జీ.టీగా పని చేస్తున్న కట్కూరి సమ్మిరెడ్డి ఉద్యోగ విరమణ అభినందన సమావేశానికి ముఖ్య అతిథిగా డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి హాజరై మాట్లాడారు. ఉద్యోగులకు రావల్సిన జీపీఎఫ్, జీఎల్ఐసి , మెడికల్ రీయింబర్స్మెంట్, ఎర్న్డ్ లీవ్స్‌కు సంబంధించిన అనేక బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని ఈ పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పదవి విరమణ పొందిన ఉద్యోగులకు వయసు రీత్యా అనేక ఆరోగ్య సమస్యలు , కుటుంబ సమస్యలు,ఆర్థిక సమస్యలు ఉంటాయని ఇలాంటి సందర్భంలో ప్రభుత్వం రిటైర్మెంట్ ఉద్యోగులకు రావాల్సిన బెనిఫిట్స్ అన్నీ పెండింగ్ పెడుతోందని ఇది చాలా అమానవీయమని ఆవేదన వ్యక్తం చేశారు. విరమణ పొందిన ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారని కొందరు ఆర్థిక బాధలు తట్టుకోలేక మరణించారని ఆ మరణాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. 317, జీ ఓ ద్వారా ఇతర జిల్లాలకే కేవలం డిస్ లోకేటెడ్ అయిన వారికి మాత్రమే తాత్కాలిక డిప్యుటేషన్ అవకాశం ఇస్తున్నారని అలా కాకుండా 317 జీవో ద్వారా విభజన జిల్లాలకు కేటాయించబడిన వారందరికి కూడా డిప్యూటేషన్ అవకాశం కల్పించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏబూషి శ్రీనివాస్, మండల విద్యాశాఖాధికారి రాములు నాయక్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మాలతి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీశ్వర్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్‌పర్సన్ రజని, ఆలేటి రమ,డీటీఎఫ్ నాయకులు సంపత్, వేణు , వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ప్రభాకర్ రెడ్డి,మర్రి అవినాష్ ,కె.గోపి,డి. సాంబయ్య,పవన్ ప్రసాద్ మండలంలోని ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొని సమ్మిరెడ్డి సేవలు కొనియాడారు. సమ్మిరెడ్డి ఉద్యోగ విరమణ అనంతర జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు.

## దేశ ఐక్యమత్యం,పౌరుల ఐక్యమత్యం కోసమే రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం



**కోదాడ అక్టోబర్ 31 (మన వార్త ప్రతినిధి)** ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి పురస్కరించుకొని జాతీయ ఐక్యత దినోత్సవం మరియు పోలీసు అమరవీరుల వారోత్సవాలు ముగింపు సందర్భంగా మునగాల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మునగాల మండల కేంద్రంలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మునగాల సర్కిల్ సీఐ రామకృష్ణారెడ్డి,ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..భారతదేశ ఉక్కుమనిషిగా ప్రసిద్ధి చెందిన శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు భారతదేశ స్వతంత్ర అనంతరం భారతదేశమంతా ఏకీకృతంగా ఉండాలని దేశంలో ఉన్న సుమారు 560 కి పైగా సంస్థానాలను ఏకీకృతం చేసి భారత దేశ ఐక్యమత్యాన్ని చాటారని అన్నారు. ఈ సందర్భంగా ఈయన జయంతిని జాతీయ ఐక్యమత్య దినోత్సవంగా నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు.దేశ సమగ్రతను దేశ భద్రతను దేశ ఐక్యమత్యాన్ని చాటడంలో యువత ముందుండాలని చెడు అలవాట్లకు చెడు పనులకు దూరంగా ఉంటూ మహానుభావులకు ఘనమైన నివాళి ఘటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునగాల ఎస్సై,వివిధ రాజకీయ పార్టీల నాయకులు,ఉపాధ్యాయులు, పోలీస్ స్టేషన్ సిబ్బంది,పలు పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

## సామూహిక మరుగుదొడ్ల నిర్మాణానికి భూమి పూజ...



**నిజాంపేట అక్టోబర్ 31( మన వార్త ప్రతినిధి)** నిజాంపేట మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద శుక్రవారం సామూహిక మరుగుదొడ్ల సముదాయం రూముల నిర్మాణం కొరకై ముగ్గు పోయుట కార్యక్రమాన్ని స్థానిక ఎంపీడీవో రాజిరెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ శరత్ పవన్,లు హాజరై ముగ్గు పోయించారు. అనంతరం ఎల్లమ్మ ఆలయ ఆవరణలో ఉసిరిని చెట్టును నాటారు. ఈ కార్యక్రమంలో టీఏ రవితేజ, కార్యదర్శులు నర్సింలు, ప్రశాంత్ గౌడ్,ఫీల్డ్ అసిస్టెంట్ తిరుమల్, సిద్ధ గౌడ్,గౌడ యువజన సంఘ సభ్యులు వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్,వెంకటేష్ గౌడ్,బజార్ వినయ్ గౌడ్,బజార్ రంజిత్ గౌడ్, జీడి చంద్రకాంత్ గౌడ్, బొప్పాపూర్ రాజు గౌడ్, బాగులు గౌడ్, వెంకట్ గౌడ్, ప్రణయ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ప్రాణ త్యాగాలు వృథా పోలేదుకల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్

**కల్వకుర్తి అక్టోబర్ 31 మన వార్త ప్రతినిధి** కల్వకుర్తి పట్టణంలోని ఇంద్రానగర్ కమాన్ దగ్గర గరిబీ హఠావో నినాదంతో దేశంలోని పేదల ఆకలి తీర్చిన ఘనత స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీకే దక్కుతుందని కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్



కుమార్ అన్నారు. దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగాఇంద్రానగర్ కమాన్ దగ్గర ఉన్న ఇంద్ర గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి పట వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో బృంగి ఆనంద్ కుమార్ మాట్లాడారు. 1966లో ఇందిరాగాంధీ ప్రధానమంత్రి అయిన నాటికి దేశంలో ఆర్థిక మాంద్యం, పారిశ్రామిక ఉత్పత్తుల పతనం, ఎగుమతులు తగ్గడం, ఆహారధాన్యాల సంక్షోభం ఏర్పడ్డాయనీ, వీటితో పాటు బడ్జెట్ డెఫిసిట్ పెరగడం, విదేశీ ఆర్థిక సాయంపై ఎక్కువగా ఆధారపడటం వంటివే గాక 1962, 1965నాటి యుద్ధాలు, పాకిస్థాన్%-% చైనా కూటమి ఏర్పాటులో సైన్యంపై ఖర్చు పెంచడంవంటివీజరిగాయన్నారు. వర్షాలు లేక కరువు ఏర్పడిందనీ ధరలు పెరిగాయనీ పాలనా ఖర్చులు తగ్గించుకోవడంవీలుపడలేదనీ అయినా,యుద్ధ ప్రాతిపదికన ఆహార ధాన్యాలు సేకరించి, ప్రజలకు పంచి, వారిప్రాణాలుకాపాడగలిగారనీఇందిరాగాంధీ ధైర్య సాహసాలు మరే నాయకురాలు కనిపించవని అన్నారు. 'నా దేశం గొప్పది' అనే గర్వం ఆమెలో ప్రస్ఫుటంగా అగుపడేదనీ భారత్ ఎదగబోయే స్థాయిని అంచనా వేసుకునిఉప్పొంగిపోయేవారన్నారు. అందుకే, దేశ ప్రాధాన్యాలు, దేశ గౌరవం కాపాడ్డంలో ఇందిర గాంధీ రాజీపడేవారు కాదనీ కొనియాడారు. బాడీగార్డ్స్ చేతుల్లో 1984 అక్టోబర్ 31న ఇందిర అస్తమించారనీ దేశం గొప్ప నాయకురాలిని కోల్పోయిందనీ బడుగు, మైనార్టీ ప్రజలంతా తమ 'అమ్మ'ను కోల్పోయినట్లుగా బాధపడ్డారనీ దేశాన్ని సమున్నతంగా నిలబెట్టిన ఇందిర చిరస్మరణీయురాలనీ బృంగి ఆనంద్ కుమార్ ఘనమైన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బ్రంగి ఆనంద్ కుమార్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి. మాజీ వార్డ్ మెంబర్ ఆంజనేయులు. మాజీ మాజీ కౌన్సిలర్ గోరేటి శ్రీను. మాజీ సర్పంచ్ దామోదర్ గౌడ్. డైరెక్టర్ జమ్ముల శ్రీకాంత్. సంతు యాదవ్. సైదుల్ యాదవ్. శ్యామ్ సుందర్ రెడ్డి. తోట పల్లి అనిల్. కుమార్. రెహానా బేగం. సూరి. శ్రీకాంత్. పర్శరాములు. తదితరులు ఉన్నారు.

# నందగోకుల్ లో పౌరహక్కుల దినోత్సవం...



**నిజాంపేట అక్టోబర్ 31( మన వార్త ప్రతినిధి)** నిజాంపేట మండల పరిధిలోని నంద గోకుల్ గ్రామంలో శుక్రవారం పౌర హక్కుల దినోత్సవాన్ని తాహసిల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలో అంటరానితనం, జోగిని వ్యవస్థ,రెండు గ్లాసుల పద్ధతి బాణామతి, మూఢనమ్మకాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.కుల వివక్ష చూపినట్లయితే అధికారుల దృష్టికి తీసుకురావాలని అట్టి వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి భాగ్యలక్ష్మి,గ్రామస్తులు అంది స్వామి, మ్యాదరినర్సింలు, శ్రీకాంత్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 15న జిల్లావ్యాప్తంగా ప్రత్యేక లోక్ అదాలత్...



**నెడోక ప్రకటనలో తెలిపిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ జయరాజు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 31 / మన వార్త జిల్లా ప్రతినిధి** తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక లోక్ అదాలత్ ను నవంబర్ 15వ తేది శనివారం రోజున నిర్వహించనున్నట్లు యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు , జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ జయరాజు పత్రిక ప్రకటనలో తెలియచేస్తూ ఈ లోక్ అదాలత్ లో ప్రత్యేకంగా చెక్ బౌన్స్ కేసులు , రాజీ పడదగు అన్ని క్రిమినల్ కేసులను పరిష్కరించనున్నట్లు , దీనికై పోలీసు , న్యాయవాదులు , ఎపిపిఓ లతో , మధ్య వర్తిత్వ న్యాయవాదులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు అధిక కేసుల పరిష్కారానికి కృషి చేసేవిధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా న్యాయ మూర్తి పి. ముక్తిదా , ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి , జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఇంచార్జి కార్యదర్శి యం. ఉష్రశ్రీ పాల్గొన్నారు.

# ప్రతి సంవత్సరంస్వాముల సేవలో యాతం శ్రీశైలం స్వామి కుటుంబ సభ్యులు..

**-ఉమా శంకర్ రెడ్డి గురుస్వామి...**

**చేవెళ్ల: అక్టోబర్ 31 ( మన వార్త ప్రతినిధి)** కందవాడ శ్రీ వీరాంజనేయ స్వామి వారి ఆశీస్సులతో బయలుదేరిన మన గురు స్వామి మహా పాదయాత్ర 15వ రోజు కర్ణాటక రాష్ట్రం చిక్కబల్లాపూర్ సమీపంలో జాతీయ రహదారి పక్కనే ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో మధ్యాహ్నం భిక్షా కార్యక్రమం కోసం




ఆగడం జరిగింది. శుక్రవారం రోజున స్వాములకు అన్నప్రసాద సేవా కార్యక్రమాన్ని కేతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన యాతం సత్తయ్య వారి ధర్మపత్ని సత్యమ్మ, యాతం శ్రీశైలం స్వామి, వారి ధర్మపత్ని యాతం లావణ్య, కుమార్తె యాతం మనస్విని మన గురుస్వామి మహా పాదయాత్ర బృందానికి అన్న ప్రసాద సేవను నిర్వహించారు. యాతం శ్రీశైలం స్వామి మహా పాదయాత్రగా వస్తున్న మన గురుస్వామి మహా పాదయాత్ర బృందానికి ప్రతి సంవత్సరం మరువక అన్న ప్రసాద సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఉమా శంకర్ రెడ్డి గురుస్వామి మాట్లాడుతూ మన గురుస్వామి మహా పాదయాత్ర మొదలుపెట్టిన సంవత్సరం నుండి ఈ సంవత్సరం వరకు ప్రతి సంవత్సరం మరువకుండా యాతం శ్రీశైలం స్వామి మా పాదయాత్ర బృందానికి అన్న ప్రసాద సేవను నిర్వహిస్తున్నారని ఈ అన్న ప్రసాద సేవాకు సహకరిస్తున్న మన గురు స్వామి మహా పాదయాత్ర బృందం సభ్యులు కేతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన శ్రీశైలం గురు స్వామి, శ్రీనివాస్ గురు స్వామి, కేతిరెడ్డిపల్లి సన్నిధానం గురు స్వాములకు, స్వాములకు శ్రీశ్రీఅఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలియజేశారు. ప్రతి సంవత్సరం మాకు అన్నప్రసాద సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న యాతం శ్రీశైలం స్వామి దంపతులపైన వారి కుటుంబ సభ్యుల పైన అన్నదాన ప్రభువైనటువంటి అయ్యప్ప స్వామి వారి చల్లని దీవెనలు ఎల్లవేళలా ఉండాలని వారు ముందు ముందు స్వాముల సేవలో మరింత శక్తితో భక్తితో పాల్గొనే భాగ్యాన్ని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి వారు శ్రీశైలం స్వామి కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని మన గురు స్వామి మహా పాదయాత్ర బృందం తరఫున శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి వారిని మనసారా వేడుకుంటున్నట్లు ఉమాశంకర్ రెడ్డి తెలియజేశారు. ఈ అన్న ప్రసాద స్వీకరణ కార్యక్రమంలో గురు స్వాములు నస్కల్ గోపాల్ రెడ్డి స్వామి, ఎనికేపల్లి ముత్యం రెడ్డి స్వామి, వేమారెడ్డి స్వామి, మనసాన్పల్లి సిద్దు స్వామి, శంకర్ పల్లి రామ్ రెడ్డి స్వామి, మణికాంత్ రెడ్డి స్వామి, హైతబాద్ మల్లేష్ స్వామి, శ్రీరామ్నగర్ రఘురాం రెడ్డి స్వామి, రామంతపూర్ శ్రీకాంత్ రెడ్డి స్వామి, ప్రొద్దుటూరు లక్ష్మారెడ్డి స్వామి, మోసోనిగూడెం లక్ష్మణ్ రెడ్డి స్వామి, కందవాడ రామ్ రెడ్డి స్వామి, వివిధ గ్రామాల గురుస్వాములు, స్వాములు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహ ప్రవేశం...

**-హాజరైన ప్రణవ్...**

**జమ్మికుంట, అక్టోబర్ 31( మన వార్త ప్రతినిధి):** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో పేదింటి వారి సొంతింటి కళ నెరవేరుతుందని,ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరవ్వడం ఆనందంగా



ఉందని కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.శుక్రవారం జమ్మికుంట పట్టణ పరిధిలోని 11వ వార్డు మోత్కులగూడెంలో ఎడ్ల సునీత-సంపత్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పదేళ్లలో ఒక్క ఇల్లు ఇవ్వని తె(భారాస) పార్టీ ఇళ్ల విషయంలో మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని,వారు చేయలేని పనిని తాము అధికారంలోకి వచ్చిన కొన్నాళ్లలోనే నియోజకవర్గానికి 3500 ఇళ్ల చొప్పున ప్రభుత్వం కేటాయించిందని,దాంట్లో భాగంగా జమ్మికుంట పట్టణ పరిధిలోని మిగతావి కూడా బేస్మెంట్,స్లాబ్ లెవల్ వరకు పూర్తి అయ్యాయని వాటి గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొంటామని తెలిపారు..ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీ మేరకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్,ఉచిత బస్ సౌకర్యం,సన్న బియ్యం,రేషన్ కార్డులు ప్రజలకు అందజేశామనీ ఇవి ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని అన్నారు.రానున్న రోజుల్లో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఇంటికి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ,మండల అధ్యక్షులు,జమ్మికుంట మాజీ తాజా కౌన్సిలర్లు,పట్టణ,మండల మహిళా అధ్యక్షురాల్లు, సీనియర్ నాయకులు,బ్లాక్ కాంగ్రెస్,బీసీ,ఎస్సీ,మైనారిటీ,యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై రాజేష్ ఆధ్వర్యంలో టూ కే రన్...

**నిజాంపేట అక్టోబర్ 31 ( మన వార్త ప్రతినిధి )** సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకొని నిజాంపేట మండల




కేంద్రంలో శుక్రవారం ఎస్సై రాజేష్ ఆధ్వర్యంలో 2కె రన్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై రాజేష్ మాట్లాడుతూ అక్టోబర్ 31 సర్దార్ వల్లభాయ్ పటేల్ ఏక్తా దివాస్ సందర్భంగా 2కె రన్ కార్యక్రమంలో మండలంలోని యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారని ఈ పరుగు పందెంలో పాల్గొన్న విజేతలకు బహుమతులను అందించామన్నారు. దేశంలో ప్రతి ఒక్క పౌరుడు తమ హక్కులతో పాటు బాధ్యతను కూడా గుర్తించాలనేదే పోలీస్ శాఖ యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మురళీధర్, సునీత, రైటర్ రాజు,కానిస్టేబుల్ నవీన్, విజయ్,దయానంద్,అశోక్, హరీష్,కుమార్, ఆరోగ్యమే మహాభాగ్యం టీం సభ్యులు వివిధ గ్రామాల యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జమ్మికుంట మండల నూతన కార్యవర్గ ఎన్నిక...

**-అధ్యక్షులుగా మేడుదుల నాగరాజు...**

**జమ్మికుంట, అక్టోబర్ 31( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట మండల ఎస్ టి యు సంఘం నూతన కార్యవర్గం శుక్రవారం ఎన్నుకున్నారు. ధర్మారం పాఠశాల ఆవరణలో ఎస్ టి యు కార్యవర్గ ఎన్నిక గౌరవ జిల్లా ఎన్నికల అధికారిగా రవీంద్ర నాయక్ , సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. జమ్మికుంట మండల అధ్యక్షులుగా మేడుదుల నాగరాజు ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల ప్రధాన కార్యదర్శిగా ఎం డి రజాక్ పాషా, అసోసియేట్ ప్రెసిడెంట్ గా లోకిని తిరుపతి, ఫైనాన్స్ సెక్రటరీగా కుర్ర సమ్మయ్య, ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్, ప్రవీణ,మహేందర్, అంజనీ ప్రసాద్.రాజు,తేజస్విని నాయక్,ఫైనాన్స్ కమిటీ మెంబర్లుగా డింగరి రవి కిరణ్ ,రాచపల్లి స్వామి, అశోక్ కుమార్ స్వప్న, లహరి కార్యదర్శులు గా వంశీకృష్ణ ,కుర్ర శ్రీనివాస,రాహుల్, తిరుపతి, సంధ్యారాణి ,సుమేర,శిరీష, రజిత ,అనూష ,శిరీష లను ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. మండలం నుండి జిల్లా కౌన్సిలర్లుగా పురుషోత్తమ మూర్తి ,రాజిరెడ్డి,రఘు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ఎన్నిక సజావుగా పూర్తయినట్లు ఎన్నికల అధికారి రవీంద్ర నాయక్ తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షునిగా ఎన్నికైన మేడుదుల నాగరాజు మాట్లాడుతూ జమ్మికుంట మండలంలో ఉన్న ప్రతి ఉపాధ్యాయులకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని నూతన కార్యవర్గం తరపున హామీ ఇవ్వడం జరిగింది. సహకరించిన ప్రతి ఒక్కరికి కార్యవర్గం తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# ఐక్యత దినోత్సవం సందర్భంగా 2కే రన్ విజయవంతం

**శ్రీరంగాపురం అక్టోబర్ 31 : (మన వార్త ప్రతినిధి)** శ్రీరంగాపురం మండల కేంద్రంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఐక్యత దినోత్సవం సందర్భంగా ఎస్సై హిమబిందు ఆధ్వర్యంలో నిర్వహించిన 2కే రన్ విజయవంతమైందని ఆమె తెలిపారు.ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ఐక్యత కోసం ఆనాడు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎన్నో సంస్థానాలను భారతదేశంలో విలీనం చేశారని,అందువల్ల నేడు భారతదేశం ప్రస్తుత రూపం పొంది అభివృద్ధి పథంలో నడుస్తుందని, అలాగే వల్లభాయ్ పటేల్ గారిని ఆదర్శంగా తీసుకొని దేశ ఐక్యత కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మన్నెపు రెడ్డి మరియు పోలీస్ సిబ్బంది యువకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు



**సిరిసిల్ల ఆర్సి ఇంచార్జ్ అక్టోబర్ 31, మన వార్త** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి జిల్లా ఎస్పీ మహేష్ బి గితే పూలమాలలు వేసి ఘనమైన నివాళ్ళు అర్పించారు. అనంతరం జిల్లా ఎస్పీ మహేష్ బి గితే , అధికారులు సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు .ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, సి.ఐ లు రవి, నాగేశ్వరరావు,ఆర్.ఐ లు రమేష్, మధుకర్ , యాదగిరి,ఎస్.ఐ లు కిరణ్ కుమార్, సాయి కిరణ్, శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


# సిపిఎం నేత సామినేని రామారావు హత్య



**మధిర,అక్టోబర్ 31(మన వార్త):**ఖమ్మం జిల్లాలో దారుణం చోటుచేసుకుంది.సీపీఎం నేత,రైతు సంఘం రాష్ట్ర మాజీ కార్యదర్శి సామినేని రామారావును దుండగులు హతమార్చారు.మధిర నియోజకవర్గంలో చింతకాని మండలం పాతర్లపాడులో ఈ ఘటన చోటుచేసుకుంది.శుక్రవారం ఉదయం వాకింగ్ కు వెళ్లిన రామారావును కత్తితో గొంతు కోసి చంపేశారు.రామారావు రెండుసార్లు రాష్ట్రరైతు సంఘం కార్యదర్శిగా, పాతర్లపాడు సర్పంచిగా పనిచేశారు.ఖమ్మం సీపీ సునీల్ దత్ ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు.బాధిత కుటుంబసభ్యులతో మాట్లాడారు దోషుల్ని పట్టుకొనేటందుకు ప్రత్యేక టీంను ఏర్పాటు చేసినట్టు తెలిపారు.సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పోతినేని సుదర్శన్,పొన్నం వెంకటేశ్వరరావుతో పాటు పలువురు నేతలు రామారావు కుటుంబాన్ని పరామర్శించారు.మరోవైపు పాతర్లపాడులో పెద్ద ఎత్తున పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో హింసా రాజకీయాలకు తావు లేదు:ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క. సీఎం నేత సామినేని రామారావు రాజకీయ హత్యకు గురికావడంపై దిగ్భ్రాంతి ని వ్యక్తం చేసిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క.దోషులను వెంటాడి, వేటాడి చట్టపరంగా శిక్షిస్తాం కలుషిత ఉప ముఖ్యమంత్రిహింస రాజకీయాలకు తావు లేదు అని ఉప ముఖ్యమంత్రి అన్నారు.శాంతిభద్రతలపై ఖమ్మం పోలీస్ అధికారులను సీరియస్ హెచ్చరించినఉపముఖ్యమంత్రి.క్లూస్ టీం,శ్రీఫర్ డాగ్స్, సైబర్ టీం,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అన్ని మార్గాలను ఉపయోగించి దోషులను వెంటనే అరెస్ట్ చేయాలి అని డిప్యూటీ సీఎం ఆదేశం.సీనియర్ సిపిఎం నేత సామినేని రామారావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేసిన డిప్యూటీ సీఎం,రామారావు కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని,పూర్తిస్థాయిలో ఆదుకుంటానని తెలిపారు.

## ఓయూ లో బీసిల ధర్మ దీక్షను విజయవంతం చేసిన ఓయూ బీసి జేఏసీ

**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, అక్టోబర్ 31, మనవార్త.** ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ప్రాంగణంలో బీసీల ధర్మదీక్షను ఓయూ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ బీసీల ధర్మదీక్షను రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఓయూ బిసి విద్యార్థి నాయకులకు పూలదండలను వేసి ప్రారంభించడం




జరిగింది. అదేవిధంగా ఈ దీక్షకు రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, రిటైర్డ్ జస్టిస్ ఈశ్వరయ్య, రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు, ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షులు విశారదన్ మహారాజ్ మద్దతుగా రావడం జరిగింది. ఓయూ అధికారులు దీక్షను భగ్నం చేయడానికి కుట్రలు పన్నినందుకు నేల మీద కూర్చొని ఓయూ అధికారులకు నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ, బీసీలకు పార్టీ పరంగా కాకుండా చట్టపరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాకే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అదేవిధంగా ఈ దీక్షకు మద్దతుగా తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ఎమ్మెల్సీ కోదండరాం, పెరిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గటిక విజయ్ కుమార్,వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీధర్, ప్రొఫెసర్లు గాలి వినోద్ కుమార్, రాములు, రమేష్ షఫర్డ్,టీపీసీసీ జనరల్ సెక్రటరీ మధు సత్యం గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కేశం నాగరాజు గౌడ్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ రాజ్యసభ సభ్యులు వి హనుమంత రావు దీక్షకు మద్దతు తెలిపి, నిమ్మరసం ఇచ్చి ఈ దీక్షను విరమింపజేశారు. ఈ ధర్మ దీక్షలో పాల్గొన్న విద్యార్థి నాయకులు బొల్లెపల్లి స్వామి గౌడ్,వట్టికూటి రామారావు గౌడ్, అల్లుడు జగన్ ముదిరాజ్, రెడ్డి శ్రీనివాస్ ముదిరాజ్, బైరు నాగరాజు గౌడ్, నక్క శ్రీశైలం యాదవ్, సాంబ శివ గౌడ్, రమేష్ ముదిరాజ్, ప్రశాంత్, ఎస్ నాగేశ్వర్ రావు, ఆర్ఎల్ మూర్తి, లింగస్వామి,అరుణ్ కుమార్, కాంపాటి వెంకట్ గౌడ్, మిన్నెలాపురం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా డీసీసీ బరిలో బీసీ అభ్యర్థి



**రంగారెడ్డి జిల్లా,అక్టోబర్ 31:మనవార్త ప్రతినిధి.** రంగారెడ్డి జిల్లా డీసీసీ పదవి బీసీ నేతకు దక్కే అవకాశం ఉందని గాంధీ భవన్ లో గుస గుసలు వినిపిస్తున్నాయి. బీసీ నేతకే అధిష్టానం మొగ్గు చూపుతున్నది అని విశ్వాసనీయ వర్గాల సమాచారం. కాంగ్రెస్ పార్టీ లో బీసీ నినాదం గట్టిగ వినిపిస్తున్న సందర్భంలో విజ్ఞాన్ సంస్థల అధినేత గౌరీ సతీష్ బీసీ నేత కావడం, కాంగ్రెస్ పార్టీ లో సీనియర్ నాయకుడు కావడం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పెద్దలతో బీసీ నేతకు ఉండడం ఆయనకు కలిసి వచ్చే అంశాలు. ఏది ఏమైనా ఎవరికి డీసీసీ పీఠం లభిస్తుందో వేచి చుడాలి అని ధోరణిలో కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు.

## అక్రమ ఇసుక వేలం...



**జమ్మికుంట, అక్టోబర్ 31( మన వార్త ప్రతినిధి ):** అక్రమంగా తరలిస్తున్న ఇసుకను పోలీసులు స్వాధీన పరచుకుని తహసిల్దార్ కు అప్పగించగా తహసిల్దార్ వెంకట్ రెడ్డి సమక్షంలో శుక్రవారం వేలం పాట వేశారు. 600 ట్రాక్టర్ , ఒక మినీ టిప్పర్,ఒక టిప్పర్ ల ఇసుకను వేలం పాట వేయగా వేలం పాటలో 8 మంది పాల్గొనగా 4లక్షల 25 వేలకు వన్నారం గ్రామానికీ చెందిన గుర్తురి శ్రీనివాస్ పాడి ఇసుకను దక్కించుకున్నట్లు తహసిల్దార్ తెలిపారు.

## భవిష్యత్ తరాలకు ఐక్యతా సందేశాన్ని అందిద్దాం...

**-2కే రన్ రన్ ఫర్ యూనిటీ...**

**-సీఐ రామకృష్ణ...**

**జమ్మికుంట, అక్టోబర్ 31( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట పట్టణంలో శుక్రవారం ఉదయం 2కే రన్ నిర్వహించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన 2కే రన్ను సీఐ రామకృష్ణ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ఇందులో చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా స్థానికులు,యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోలిస్ స్టేషన్ నుండి ప్రారంభమైన రాన్ గాంధీ చౌరస్తా మీదుగా కొనసాగి తిరిగి పోలిస్ స్టేషన్ కు చేరుకుంది. ఈ సందర్భంగా సీఐ రామకృష్ణ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ



సమగ్రతకు నిలువెత్తు రూపమన్నారు. స్వతంత్ర భారతదేశ నిర్మాణంలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. వందలాది స్వదేశీ సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి, దేశాన్ని ఒకే తాటిపైకి తీసుకురావడంలో ఆయన అచంచలమైన కృషి, అకుంఠిత దీక్ష ఎప్పటికీ మరువలేనివన్నారు. పటేల్ దార్శనికత, రాజనీతిజ్ఞత కారణంగానే నేడు మనం చూస్తున్న సమగ్ర భారతదేశం సాధ్యమైందని వెల్లడించారు. ఆయన కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదని, దేశభక్తికి, త్యాగం, అంకితభావానికి నిలువెత్తు నిదర్శనమని, ప్రజలందరినీ ఐక్యంగా ఉంచాలనే ఆయన ఆశయం నేటికీ మనందరికీ స్ఫూర్తినిస్తుందని చెప్పారు. 'రన్ ఫర్ యూనిటీ' ద్వారా సర్దార్ పటేల్ ఆశయాలను స్మరించుకుంటూ, మన దేశ సమగ్రతను, ఐక్యతను పెంపొందించాల్సిన అవసరాన్ని గుర్తుచేసుకుందామని తెలిపారు. ఈ రన్లో పాల్గొనడం ద్వారా, మనం సర్దార్ పటేల్ వారసత్వాన్ని గౌరవించడమే కాకుండా, భవిష్యత్ తరాలకు ఐక్యతా సందేశాన్ని అందిద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, యువకులు,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి ఎస్ఐ క్రాంతికుమార్ వేధింపులు తాళలేక మహిళ ఆత్మహత్య

**-బంగారం దొంగతనం చేసిందని సోమనర్సమ్మను పోలీస్ స్టేషన్ కి తీసుకెళ్లి వేధింపులు...**

**-వేధింపులు తాళలేక సోమ నర్సమ్మ ఉరివేసుకొని ఆత్మహత్య...**

**-సోమ నర్సమ్మ మృతితో తుంగతుర్తి మండలం వెంపటి గ్రామంలో ఉద్రిక్తత...**

**తెలంగాణస్టేట్ బ్యూరో , భాస్కర్ చారి,అక్టోబర్ 31 మనవార్త.** సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలఎస్సై క్రాంతి కుమార్ వేధింపులకు తాళలేక ఓ మహిళ మృతి చెందిన సంఘటన సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం వెంపటి గ్రామంలో శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. మృతురాలి కుమార్తెలు, కుమారుడు సరిత, అనిత, మహేష్ లు తెలిపిన వివరాల ప్రకారం, గత 15 రోజుల క్రితం తుంగతుర్తి మండలం వెంపటి గ్రామానికి చెందిన సోమ నర్సమ్మ (50) బావ మల్లయ్య ఇంటిలో బంగారం పోయిందనే నెపంతో సోమ నర్సమ్మ పై తుంగతుర్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో వెంపటి గ్రామానికి చెందిన కొంతమంది పెద్దమనుషులు, మల్లయ్య కలిసి పోలీస్ స్టేషన్ కి వెళ్లి పలుమార్లు ఫిర్యాదు చేయగా, గురువారం రాత్రి 8 గంటల వరకు తుంగతుర్తి పోలీస్ స్టేషన్లో సోమనర్సమ్మను ఉంచారు. తుంగతుర్తి ఎస్సై క్రాంతికుమార్ కనీసం మహిల అని కూడా చూడకుండా, వేధింపులకు గురిచేసి, నిన్ను జైలుకు



పంపుతాం, నీవే దొంగతనం చేసినట్లు ఒప్పుకోవాలని నీ ఫింగర్ ప్రింట్స్ ఉన్నాయని కుటుంబ సభ్యులను బెదిరింపులకు గురి చేశారన్నారు. దీనితో ఆవేదనకు గురైన సోమ నర్సమ్మ రాత్రికి రాత్రి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిందని తెలిపారు. జరిగిన సంఘటనపై ఎస్ఐ ని వివరణ అడగగా సమాధానం చెప్పకుండా దాటవేశారు. సోమనర్సమ్మ మృతిపై పూర్తిస్థాయి నిర్లక్ష్యం వహించిన ఎస్సై క్రాంతి కుమార్ పై పోలీస్ ఉన్నత అధికారులు, జిల్లా పోలీసు అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## పంట నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్

**-ఎల్కతుర్తి బీజేపీ మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్...**


**ఎల్కతుర్తి అక్టోబర్ 31 మన వార్త ప్రతినిధి** మండల వ్యాప్తంగా ఇటీవల కురిసిన అకాల భారీ వర్షాల కారణంగా రైతాంగం తీవ్ర ఆర్థిక నష్టాలను ఎదుర్కొంటోందని పంట నష్టంపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి తగిన నష్టపరిహారం ప్రకటించాలని ఎల్కతుర్తి మండల బీజేపీ అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ డిమాండ్ చేశారు నష్టపోయిన రైతులను ఉద్దేశించి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతులు పంటను కోయడానికి సిద్ధం అయ్యారు కానీ ప్రభుత్వం మాత్రం కళ్లెదురుగా రైతు బాధ మిగిలేలా చేసింది ఐకేపీ కొనుగోలు కేంద్రాలు ఆలస్యంగా తెరవడం మిల్లర్లను అలర్ట్ చేయకపోవడం వల్ల పంట నీటిలో పాడైంది వర్షం పడకముందే రైతుల కన్నీళ్లు పడుతున్నాయి అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు రైతులను రుణమాఫీ పేరుతో మోసగించారని ఫసల్ బీమా పథకంపై అవగాహన కల్పించకపోవడం రైతులకు మరింత నష్టమైందని మండిపడ్డారు ఒక బస్తాకు నాలుగు కిలోల కటింగ్ పెట్టి రైతులను అప్పుల



భారం వైపు నెట్టేస్తున్న ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమం గురించి ఒక్క క్షణం ఆలోచించలేదన్నారు రైతే రాజు అన్న మాట ఇప్పుడు కేవలం సభల స్టేజ్లపై వినిపించే నినాదంగా మారిపోయింది రైతు పంట మునుగుతుందో లేదో పట్టించుకునే ప్రభుత్వ ఆఫీసర్ కూడా లేడు గొలుసు కట్టు కాలువలు ఉంటే ఇవాళ ఇంత నష్టం జరగకపోయేదాని ఇదేనా రైతు ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం? అని ప్రశ్నించారు మండలంలో ఐకేపీ సెంటర్ల కోసం స్థలాలు ఇప్పటికీ కేటాయించకపోవడం. నష్టపరిహార సర్వేలు కూడా ప్రారంభించకపోవడం ప్రభుత్వ వైఫల్యాన్ని బట్టబయలు చేస్తోందని అన్నారు పంటలు మునిగాయి రైతు కష్టం మట్టిలో కలిసింది కానీ అధికారంలో ఉన్నవారి హృదయాలు మాత్రం రాతిలా గట్టిపడ్డాయి జాతీయ విపత్తు అంటూ బాధ్యత కేంద్రం మీద నెట్టే నైపుణ్యం ఈ ప్రభుత్వానికి ఉంది కానీ బాధలతో ఉన్న రైతు ఇంట పంటాపొలాలకు వెళ్లే ధైర్యం లేదు అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు రైతు కోసం రాజకీయాలు పక్కన పెట్టే సమయం వచ్చిందని, ప్రభుత్వ యంత్రాంగం వెంటనే రైతు పంట నష్టాన్ని అంచనా వేసి నిధులు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కంచర్ల శంకరయ్య జనాగని కిష్టయ్య మూష్క వెంకటేష్ ఆడపు శ్రీ వర్ధన్ పెరుగు మధు చిదురల వెంకటేష్ పుట్ట కనకయ్య సాంబశివరెడ్డి శ్యాంసింగ్ చదిరం రాకేష్ కోడం రమేష్ రమణ చారి ఉడుత సూర్యనారాయణ విద్యాసాగర్ పోగుల కార్తీక్ తిరుపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి

**ఎల్కతుర్తి అక్టోబర్ 31 మన వార్త ప్రతినిధి** ఎల్కతుర్తి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఆమె ఈ దేశాభివృద్ధికి చేసిన సేవలు,ప్రాణత్యాగాని పలువురు ఘనంగా స్మరించుకున్నారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ నేడు భౌతికంగా ఇందిరా గాంధీ లేక పోయిన ప్రజల గుండెల్లో మాత్రం ఆమె చిరస్థాయిలో నిలిచిపోయారు అని అన్నారు బడుగుబలహీన హరిజన గిరిజన మైనారిటీ వర్గాల వారికి ఎంతో సేవచేసిన మహనీ యురాలు ఇందిరా గాంధీ అని కొనియాడారు హరిత విప్లవం బ్యాంకుల జాతీ యత ఇందిరమ్మ పథకాలు వంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఎన్నో రకాల సంస్కరణల తో దేశ ప్రజలను



ముందుకు నడిపిన ఉక్కు మహిల స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎఎంసి మార్కెట్ చైర్మన్ సుకినేసంతాజి కాంగ్రెస్ పార్టీఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గొర్రె మహేందర్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రత్నాకర్ మార్కెట్ డైరెక్టర్ గొడిశాల రాజయ్య దాట్ల ప్రవీణ్ గోడిశాల యాదగిరి ఎర్రోళ్ల చైతన్య యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి హుస్నాబాద్ యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు హింగే శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శనగరపు వెంకటేష్ డాక్టర్ రమేష్ రావుల రమేష్ బావుపేట గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని రవి యూత్ కాంగ్రెస్ సిద్దిపేట మాజీ జిల్లా జనరల్ సెక్రెటరీ మండ సుమన్ గౌడ్ పెద్ద గొల్ల రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## తమన్ అసలు ఏం ప్లాన్ చేస్తున్నావయ్యా!





**హైదరాబాద్ అక్టోబర్ 31:**నందమూరి బాలకృష్ణ హీరోగా, బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'అఖండ 2: తాండవం' చిత్రంపై భారీ అంచనాలు అంతకంతకు పెరుగుతూ ఉన్నాయి. ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్, గ్లింప్స్ చిత్రంపై భారీ హైప్ క్రియేట్ చేశాయి. ఇప్పటికే థమన్ 'అఖండ' సినిమా మ్యూజిక్‌తో ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేసి ఇప్పుడు 'అఖండ 2' కోసం మరింత పవర్‌ఫుల్, డివైన్ టోన్ సృష్టిస్తున్నారు. ఈ నేపథ్యంలో పాటలు, సంగీతంపై దృష్టి పెట్టిన తమన్ శ్లోకాలు వల్లించడంలో ఉద్దండులైన వారిని రంగంలోకి దింపుతున్నాడు. ఇప్పటికే ఉత్తరాది నుంచి మిశ్రా బ్రదర్స్ ను తీసుకు రాగా తాజాగా సర్వేపల్లి సిస్టర్స్ ను తెర మీదకు తీసుకు వచ్చాడు. 'అఖండ 2: తాండవం' కోసం థమన్ అందిస్తున్న శక్తిమంతమైన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌ను మరింత అద్భుతంగా మార్చేందుకు సర్వేపల్లి సిస్టర్స్ గాత్రాన్ని పాటల కోసం వాడుతున్నట్లు చిత్రబృందం తెలిపింది. ప్రస్తుతం ఈ ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. బాలయ్య ఎంట్రీ సీన్స్ కోసం ప్రత్యేకమైన శివతాండవ రాగాల కలయికతో థమన్ ఒక ఆధ్యాత్మిక మాస్ థీమ్ రూపొందిస్తున్నారు. ఫ్యాన్స్ ఇప్పటికే థమన్ సోషల్ మీడియాలో షేర్ చేసిన చిన్న సౌండ్ స్నిప్ వల్ల ఎగ్జైట్ అవుతున్నారు. బోయపాటి, బాలయ్య కాంబినేషన్ మరోసారి రికార్డులు తిరగరాయ బోతుందన్న నమ్మకం అభిమానుల్లో స్పష్టంగా కనిపిస్తోంది. ప్రస్తుతం సినిమా షూటింగ్ చెన్నై పరిసరాల్లో జరుగుతుండగా, మ్యూజిక్ మరియు బ్యాక్‌గ్రౌండ్ వర్క్ సమాంతరంగా సాగుతోంది.

## భారత్ బ్యాటింగ్ కుప్పకూలింది



**న్యూఢిల్లీ, అక్టోబర్ 31:** ఆస్ట్రేలియా బౌలర్ల ధాటికి భారత బ్యాటింగ్ ఘోరంగా కుప్పకూలింది. రెండో టీ20 మ్యాచ్‌లో టీమిండియా మొదటి నుంచే తడబడింది. ఆరంభ బ్యాట్స్‌మన్‌లు వరుసగా ఔట్ కావడంతో ఒత్తిడిలో పడింది. ఒక్క అభిషేక్ శర్మ మాత్రమే ధైర్యంగా పోరాడాడు. మిగతా ఆటగాళ్లు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. మొత్తం 8 మంది బ్యాటర్లు రెండంకెల స్కోర్ చేరుకోలేకపోవడం టీమిండియా వైఫల్యానికి ప్రధాన కారణమైంది. హేజిల్‌వుడ్, స్టార్క్, జంపా బౌలింగ్ ముందు భారత బ్యాటర్లు పూర్తిగా లొంగిపోయారు. కేవలం అభిషేక్ శర్మ (68) మాత్రమే ప్రతిఘటన చూపాడు. అతడు క్రీజ్‌లో నిలబడి నాలుగులు, సిక్సర్లు బాదుతూ జట్టును గౌరవప్రదమైన స్కోర్ దిశగా నడిపించేందుకు యత్నించాడు. కానీ మిగతా ఆటగాళ్ల నుంచి ఎలాంటి మద్దతు రాకపోవడంతో భారత్ 125 పరుగులకే ఆలౌట్ అయింది. ఆస్ట్రేలియా బౌలర్లు లైన్ అండ్ లెంగ్త్ బౌలింగ్‌తో భారత బ్యాటింగ్‌ను చిత్తు చేశారు. ముఖ్యంగా జంపా కీలక సమయంలో వికెట్లు సాధించి మ్యాచ్‌ను ఆస్ట్రేలియా వైపు మలిపాడు. ఆ తర్వాత బ్యాటింగ్ ప్రారంభించిన ఆస్ట్రేలియా సుస్థిర ఆరంభం సాధించింది. ఫించ్, వార్నర్ జాగ్రత్తగా ఆడుతూ భారత బౌలర్లను సమర్థంగా ఎదుర్కొన్నారు. ఫలితంగా ఆస్ట్రేలియా సులభ విజయంతో సిరీస్‌లో ఆధిక్యం సాధించింది. ఈ పరాజయంతో భారత్ సిరీస్‌లో వెనుకబడి, రాబోయే మూడో టీ20లో గెలిచి సమం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## క్వార్టర్స్‌లో అడుగుపెట్టిన జార్జి, లక్ష్య



**న్యూఢిల్లీ, అక్టోబర్ 31:** ప్యారిస్ వేదికగా జరుగుతున్న ఫ్రెంచ్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత షట్లర్లు అద్భుత ఫామ్‌లో కొనసాగుతున్నారు. పురుషుల సింగిల్స్ విభాగంలో జార్జి, లక్ష్య సేన్ ఇద్దరూ క్వార్టర్ ఫైనల్స్‌కు అర్హత సాధించి దేశానికి గౌరవం తీసుకొచ్చారు. ప్రీక్వార్టర్ మ్యాచ్‌లో జార్జి తన అద్భుత ఆటతీరు ప్రదర్శిస్తూ మలేషియా ఆటగాడిని 21-16, 22-20తో మట్టికరిపించాడు. సర్వీస్‌లో దూకుడు చూపుతూ, నెట్ వద్ద చురుకుదనం ప్రదర్శించిన జార్జి రెండో గేమ్‌లో కాస్త ఒత్తిడి ఎదుర్కొన్నప్పటికీ, తన సమతుల్యతను నిలబెట్టుకొని గెలుపును సాధించాడు. మరోవైపు లక్ష్య సేన్ తన మ్యాచ్‌లో చైనీస్ ప్రత్యర్థిని 18-21, 21-17, 21-15 తేడాతో ఓడించాడు. తొలి గేమ్ కోల్పోయిన తర్వాత లక్ష్య ధైర్యంగా తిరిగి బౌన్స్‌బ్యాక్ అయ్యాడు. స్మాష్‌లు, కోర్ట్ కవరేజీలో తన నైపుణ్యాన్ని చూపిస్తూ చివరి రెండు గేమ్‌లలో ఆధిపత్యం చెలాయించాడు. ఈ విజయాలతో జార్జి, లక్ష్య ఇద్దరూ క్వార్టర్స్‌లో అడుగుపెట్టారు. ఇప్పటివరకు ఈ సీజన్‌లో మంచి ఫారమ్‌లో ఉన్న ఈ ఇద్దరు ఆటగాళ్లు, కఠినమైన పోటీదారులను ఎదుర్కోడానికి సిద్ధమవుతున్నారు. భారత బ్యాడ్మింటన్ అభిమానులు ఈ విజయాలతో ఉత్సాహంలో మునిగిపోయారు. క్వార్టర్ ఫైనల్‌లో కూడా ఈ జంట అదే రీతిలో ఆడితే, భారత్‌కు మరిన్ని మెడల్స్ దిశగా మార్గం సుగమమవుతుందని నిపుణులు భావిస్తున్నారు.

## ప్రశాంత్ వర్మకు మేం అడ్వాన్స్ ఇవ్వలేదు



**–డీవీవీ సంస్థ స్పష్టీకరణ...**

**హైదరాబాద్, అక్టోబర్ 31:**సినీ వర్గాల్లో గుసగుసలు రేపుతున్న 'డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ దర్శకుడు ప్రశాంత్ వర్మ' లావాదేవీలపై చివరికి సంస్థ స్పందించింది. "ప్రశాంత్ వర్మకు మేం ఎలాంటి అడ్వాన్స్ చెల్లించలేదు" అని డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఇటీవల సోషల్ మీడియాలో ఈ సంస్థ, ప్రశాంత్ వర్మ కలిసి భారీ ప్రాజెక్ట్ ప్లాన్ చేస్తున్నారనే వార్తలు చక్కర్లు కొట్టాయి. కొంతమంది సినిమా పేజీలు, యూట్యూబ్ చానళ్ల ద్వారా 'ప్రాజెక్ట్ ఫైనల్, అడ్వాన్స్ కూడా చెల్లించారట' అనే రూమర్లు వైరల్ అయ్యాయి. దీనిపై సంస్థ స్పష్టతనిచ్చింది. "ఏ ఒప్పందమూ లేదు"డీవీవీ సంస్థ ప్రతినిధి ఒక ప్రకటనలో పేర్కొంటూ "ప్రస్తుతం మా సంస్థకు ప్రశాంత్ వర్మ గారితో ఎలాంటి ప్రాజెక్ట్ లేదా ఒప్పందం లేదు. కొందరు నిరాధార వార్తలను పంచుతున్నారు. అవి పూర్తిగా అబద్ధం. దయచేసి అభిమానులు, మీడియా వర్గాలు ఇలాంటి వార్తలను నమ్మవద్దు."అన్నారు. సోషల్ మీడియాలో హల్‌చల్ 'హనుమాన్' సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు ప్రశాంత్ వర్మ ప్రస్తుతం తన తదుపరి ప్రాజెక్ట్ పనుల్లో బిజీగా ఉన్నారు. ఆయన 'ది ఇండియన్ అవెంజర్స్ యూనివర్స్' అనే కాన్సెప్ట్‌పై కొత్త సినిమాలు ప్లాన్ చేస్తున్నారని వార్తలు వస్తున్నాయి. ఇక డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ ఇటీవల 'ఆర్ఆర్ఆర్', 'డీడీ', 'గేమ్‌చేంజర్' వంటి భారీ ప్రాజెక్ట్‌లతో పరిశ్రమలో ముద్ర వేసింది. ఈ ఇద్దరి పేర్లు కలసి వినిపించడం అభిమానుల్లో ఆసక్తి రేపింది. అయితే సంస్థ తాజాగా ఇచ్చిన వివరణతో రూమర్స్‌కి చెక్ పడినట్లే కనిపిస్తోంది. "అధికారిక సమాచారం వచ్చేంతవరకూ నమ్మొద్దు"సినీ విశ్లేషకులు చెబుతూ "ప్రముఖ నిర్మాతలు, దర్శకుల పేర్లను కలిపి రూమర్స్ సృష్టించడం సోషల్ మీడియాలో సాధారణమైంది. కానీ సంస్థలు ఇలాంటి తప్పుడు వార్తలపై వెంటనే స్పందించడం పరిశ్రమలో సానుకూలమైన మార్పు."అని అభిప్రాయపడ్డారు.

## హాకీ వదిలేసి క్రికెట్ వైపు...



**న్యూఢిల్లీ, అక్టోబర్ 31:** ప్రతి క్రికెటర్ కెరీర్లో కొన్ని చిరస్మరణీయ ఇన్నింగ్స్‌లు ఉంటాయి. వరల్డ్ కప్ లాంటి మెగా టోర్నీలో అది కూడా అదే నాకౌట్ పోరు శతకంతో జట్టును గెలిపిస్తే ఆ క్రికెటర్ పేరు చరిత్రలో నిలిచిపోతుంది. ఇప్పుడు జెమీమా రోడ్రిగ్స్ పేరు దేశమంతా మార్మోగిపోతోంది. ఈ బక్కపలచటి అమ్మాయి గురువారం ఆస్ట్రేలియాపై చెలరేగిన తీరు అద్భుతమంటే అతిశయోక్తి కాదు. మహారాష్ట్రకు చెందిన జెమీమా.. తన సొంతమైదానంలో చెలరేగిపోయి అసాధ్యమనుకున్న లక్ష్యాన్ని కరిగించడంలో కీలకపాత్ర పోషించింది. ప్రస్తుతం 'టాక్ ఆఫ్ ది వరల్డ్ కప్' అయిన తన ఆటే కాదు అభిరుచులు కూడా ఘనమేనండోయ్. సోషల్‌మీడియాలో చురుకుగా ఉండే తను నాకౌట్ విజయాన్ని ఆస్వాదిస్తోంది. అంతర్జాతీయ క్రికెట్‌లో సెంచరీ ప్రతి ఒక్కరికి ఎంతో ప్రత్యేకం. అలాంటిది వరల్డ్ కప్‌లో నాకౌట్ పోరులో శతకం అంటే మామూలు విషయం కాదు. అది కూడా ఛేజింగ్‌లో ఒత్తిడిని ఓడిస్తూ జట్టును గెలిపించే సెంచరీ కొట్టాలంటే దమ్ముండాలి. డీవై పాటిల్ స్టేడియంలో జెమీమా రోడ్రిగ్స్ గురువారం రాత్రి ఆస్ట్రేలియాపై అలాంటి దమ్మున్న ఇన్నింగ్సే ఆడింది. యావత్ భారతావని ఆశల్ని మోస్తూ క్రీజులోకి వెళ్లిన తను.. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌తో 167 పరుగుల భాగస్వామ్యంతో విజయానికి బాటలు వేసింది. కెప్టెన్ ఔటైనా తన పని ఇంక ముగిలేదన్నట్టు.. టెయిలెండర్లతో కీలక రన్స్ రాబట్టి టీమిండియా విజయంలో కీ రోల్ పోషించింది. చిరస్మరణీయ ఇన్నింగ్స్ ఆడిన జెమీమా.. మ్యాచ్ అనంతరం భావోద్వేగాలను నియంత్రించుకోలేకపోయింది. ఇది కలా? నిజమా? అని నమ్మలేకపోయిన తను భావితరాలకు స్ఫూర్తి నింపే ఆటతో అందరి మనసులు గెలుచుకుంది. తండ్రే తొలి గురువు ముంబైలోని క్రిస్టియన్ కుటుంబంలో పుట్టింది జెమీమా. చిన్నప్పటి నుంచి మంచి అథ్లెట్ అయిన తను చదువుతో పాటు ఆటల్లోనూ ప్రతిభ కనబరిచేది. క్రికెట్‌తో పాటు హాకీ కూడా ఆడేది. ఆమె ఆసక్తులను గమనించిన తండ్రి ఇవాన్ రోడ్రిగ్స్ ప్రోత్సహించారు. అయితే.. మొదట్లో హాకీని సీరియస్‌గా తీసుకున్న తను మహారాష్ట్ర తరఫున జాతీయ స్థాయి టోర్నీలు ఆడింది. అన్నట్టు జెమీమాకు తొలి క్రికెట్ కోచ్ ఆమె తండ్రే. ఆయన తర్ఫీదుతో జూనియర్ స్థాయిలో అదరగొట్టిన జెమీమా.. అండర్ 17, అండర్ –19 టోర్నీల్లో సత్తా చాటి జాతీయ సెలెక్టర్ల దృష్టిలో పడింది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com